**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 107 శుక్రవారం, జూలై 19, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల: రూ.2


# మాటకు కట్టుబడి మాఫీ


## తొలివిడతలో రూ. లక్ష వరకు రుణమాఫీ పథకాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి

**పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి, వ్యవసాయ మంత్రి తుమ్మల.. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులను ఉద్దేశించి ప్రసంగించిన రేవంత్**

**11.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 6,098 కోట్లు జమ.. వరంగల్ రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ**

**కాంగ్రెస్ మాటే శిలా శాసనమని మరోసారి రుజువైంది .. ఆగస్టు పూర్తి కాకముందే మొత్తం మూడు విడతల్లో రూ.2 లక్షలు మాఫీ**

**దేశ చరిత్రలో తొలిసారిగా రూ.31 వేల కోట్లు మాఫీ చేస్తున్నామన్న సీఎం.. 7 నెలల్లో పథకాలకు రూ.29 వేల కోట్లు ఖర్చు చేసినట్లు వెల్లడి**



**ఎన్నికలకు ముందు రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటూ ఏకకాలంలో రుణుమాఫీ చేస్తున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా తొలి విడతలో 11.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.6,098 కోట్ల నగదు జమ చేసినట్లు తెలిపారు. కాంగ్రెస్ మాటే శిలాశాసనమని మరోసారి రుజువైందని అన్నారు. రైతుల రుణ మాఫీ పథకంలో భాగంగా గురువారం సచివాలయంలో తొలి విడతగా రూ. లక్ష వరకు మాఫీ కార్యక్రమాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుతో కలిసి ఆయన లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం రాష్ట్ర వ్యాప్తంగా రైతు వేదికల వద్ద ఉన్న రైతులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన మాట్లాడారు.**

హైదరాబాద్: 'నాడు కరీంనగర్‌లో సోనియాగాంధీ మాట ఇచ్చారు. అనంతరం పార్టీకి తీరని నష్టం జరుగుతుందని తెలిసినా, మాట తప్పని, మడమ తిప్పని నాయకురాలిగా, రాష్ట్ర ప్రజలు శాశ్వతంగా గుర్తుపెట్టుకునేలా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారు. గత పాలకులు రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి రెండుసార్లు మాట తప్పారు. మొదటి ఐదేళ్లలో కేసీఆర్ రూ.16 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని చెప్పి రూ.12 వేల కోట్లు మాత్రమే ఇచ్చారు. రెండోసారి ప్రభుత్వంలో రూ.12 వేల కోట్లు మాఫీ చేస్తానని చెప్పి కేవలం రూ.9 వేల కోట్లు మాత్రమే చేశారు. రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఉన్నా కేసీఆర్ ప్రజలకిచ్చిన మాటను పూర్తిస్థాయిలో నెరవేర్చలేదు. ఈ నేపథ్యంలో 2022 మే 6న వరంగల్‌లో లక్షలాది మంది రైతుల సమక్షంలో రాహుల్‌గాంధీ రైతు డిక్లరేషన్ ప్రకటించారు. రుణమాఫీ చేస్తామన్నారు. 2023 సెప్టెంబర్ 17న

(మిగతా 2వ పేజీలో)



## ఈ సమస్య ఒకరిది కాదు..అందరిదీ

కుక్కల దాడి ఘటనలపై హైకోర్టు ధర్మాసనం వ్యాఖ్యలు

మనుషులపై దాడికి పరిష్కార మార్గం కావాలి

నిపుణులను సంప్రదించి నివేదిక ఇవ్వాలని ఆదేశం

కుక్కల దాడులు ప్రభుత్వానికి కూడా ఆందోళన కలిగిస్తున్నాయన్న ఏజీ



## రైతు రుణమాఫీ.. కాంగ్రెస్ సంబురాలు దేనికి?: బండి సంజయ్



## సవాల్‌కు సిద్ధం

13 హామీలూ అమలు చెయ్

అప్పుడే 6 గ్యారెంటీలు పూర్తి

ఆగస్టు 15 కల్లా చెప్పినవన్నీ చేస్తే

చేయలేకపోతే సీఎం పదవికి రిజైన్ చేస్తవా?

సీఎం రేవంత్ వ్యాఖ్యలపై హరీశ్‌రావు ఫైర్

# మిగతా శ్వేతపత్రాలు సభలోనే!

తొలిరోజు గవర్నర్ ప్రసంగం


మర్నాడు ధన్యవాద తీర్మానంపై చర్చ-ఆమోదం

మిగతా 3 రోజుల్లో రోజుకో శ్వేతపత్రంపై చర్చ

సెప్టెంబరులో పూర్తిస్థాయిబడ్జెట్ సమావేశాలు!

అమరావతి, జూలై 18 : జగన్ ఏలుబడిలో కొన్ని కీలక రంగాల్లో జరిగిన విధ్వంసంపై రూపొందిస్తున్న శ్వేతపత్రాలను అసెంబ్లీ సమావేశాల్లో విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మొత్తం ఏడు శ్వేతపత్రాలకు గాను నాలుగింటిని సీఎం చంద్రబాబు ఇప్పటికే విడుదల చేశారు. ఇందులోని ముఖ్యాంశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా విలేకరుల సమావేశాల్లో వివరించారు. వైసీపీ పాలనలో దిగజారిన శాంతి భద్రతలు-గంజాయి డ్రగ్స్ విశ్వరూపం.. మద్యం రూపంలో రూ.వేల కోట్ల దోపిడీ.. కుదేలైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ అన్న అంశాలపై ఇంకా మూడు పత్రాలను విడుదల చేయాల్సి ఉంది. ఈ నెల 22వ తేదీన (సోమవారం) అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఐదు రోజులపాటు వీటిని నిర్వహించే యోచనలో ప్రభుత్వం ఉంది. ఈ సమావేశాల్లోనే సభ ముందు ఈ మిగిలిన శ్వేతపత్రాలను పెట్టాలని నిర్ణయించింది. 'అసెంబ్లీలో ప్రతిపక్షం కూడా ఉంటుంది. మేం చెప్పిన అంశాలపై ప్రతిపక్ష సభ్యులు వారి అభిప్రాయం కూడా చెప్పవచ్చు. చర్చ

(మిగతా 2వ పేజీలో)





## పరీక్ష కేంద్రాల వారీగా నీట్ ఫలితాలు..


నగరాల వారీగానూ.. రేపు మధ్యాహ్నం 12లోపు ప్రకటించాలి

ఎన్‌టీఏను ఆదేశించిన సుప్రీంకోర్టు..

22న మరోమారు విచారణ

# మాటకు కట్టుబడి మాఫీ

తుక్కుగూడాలో సోనియాగాంధీ ఆరు గ్యారెంటీలను ప్రకటించారు. రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామని మాట ఇచ్చారు. వారిచ్చిన మాట ప్రకారమే నేడు సచివాలయంలో కూర్చొని ధైర్యంగా తెలంగాణ రైతుల ఖాతాల్లో రూ.6,098 కోట్లను జమ చేస్తున్నాం. నా 16 ఏళ్ల రాజకీయ ప్రయాణంలో ఇది మరుపురాని రోజు. రుణమాఫీ చేసే భాగ్యం నాకు కలిగింది. కేసీఆర్ కటాఫ్ పెట్టిన తేదీ మరునాటి నుంచే రుణమాఫీ అమలు చేస్తున్నాం. తెలంగాణ రాష్ట్ర కలను సాకారం చేసిన సోనియాగాంధీ పుట్టిన రోజు డిసెంబర్ 9ని రుణమాఫీ కటాఫ్‌గా పెట్టాం. ఏ అవాంతరాలు లేకుండా రుణమాఫీ పూర్తి చేస్తాం. ముందుగా ఈ రోజు రూ.లక్ష వరకు రుణ విముక్తి కల్పించాం. రూ.లక్ష నుంచి రూ. లక్షన్నర రుణం ఉన్న రైతులకు త్వరలోనే రుణ విముక్తి కలుగుతుంది. ఆగస్టు నెల పూర్తి కాకముందే రూ.31 వేల కోట్ల రుణమాఫీ చేసి తీరతాం. ఇది దేశ చరిత్రలోనే తొలిసారి..'అని సీఎం అన్నారు.




### రేషన్‌కార్డు ప్రాతిపదిక కాదు

'కొంతమంది రైతు రుణమాఫీకి రేషన్‌కార్డు తప్పనిసరిగా ఉండాలనే అపోహ సృష్టిస్తున్నారు. రైతు రుణమాఫీకి రేషన్ కార్డు ప్రాతిపదిక కాదు. పాస్ బుక్‌నే కొలబద్ద. దొంగలు చెప్పే దొంగ మాటలు నమ్మొద్దు. రుణాలు తీసుకున్న దాదాపు 6.36 లక్షల మందికి రేషన్ కార్డులు లేవు. అందుకే పాసుబుక్ ఆధారంగా రుణమాఫీ చేస్తున్నాం. ప్రతి రైతు రుణమాఫీకి కావాల్సిన చర్యలు చేపడుతున్నాం. సమస్యలు తలెత్తితే బ్యాంకు అధికారులను సంప్రదించాలి. బ్యాంకు అధికారులు కూడా రైతులకు అవగాహన కల్పించాలి. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల స్వయంగా రైతు. ఆర్థిక మంత్రిగా భట్టి విక్రమార్క రుణమాఫీకి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రయత్నం చేశారు..'అని రేవంత్ చెప్పారు.

### త్వరలో వరంగల్‌లో రాహుల్‌గాంధీతో సభ

'గత ప్రభుత్వంలో ఉద్యోగులకు జీతాలు కూడా సరిగా ఇవ్వలేదు. మా ప్రభుత్వం ఒకటో తారీఖున జీతాలు ఇస్తోంది. అధికారంలోకి వచ్చిన ఏడు నెలల్లోనే సంక్షేమ కార్యక్రమాలకు రూ.29 వేల కోట్లు ఖర్చు చేశాం. గత ప్రభుత్వ అప్పులకు మిత్తీగా ప్రతి నెలా రూ.7 వేల కోట్లు చెల్లిస్తున్నాం. జీతాలు, పింఛన్ల కోసం రూ.5 వేల కోట్లు కేటాయిస్తున్నాం. ఇబ్బందులు ఉన్నా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం. వ్యవసాయం దండగ కాదు.. పండుగ అని నిరూపించాం. రైతు రుణమాఫీలో దేశానికి తెలంగాణ మోడల్‌గా ఉండబోతుంది. 8 నెలల్లో రుణమాఫీ హామీని నెరవేర్చి దేశంలోనే తలెత్తుకునేలా ఉన్నాం. సవాల్ చేసిన ఆయనను రాజీనామా చేయమని మేం అడగం. ఇప్పటికైనా గాంధీ కుటుంబం మాట ఇస్తే తప్పదని వారు గుర్తు పెట్టుకోవాలి. రైతు రుణమాఫీ సందర్భంగా రాహుల్‌గాంధీని ఆహ్వానించి వరంగల్‌లో బహిరంగ సభ నిర్వహిస్తాం. త్వరలో మంత్రివర్గ సహచరులతో కలిసి ఢిల్లీ వెళ్లి ఆయన్ను ఆహ్వానిస్తాం..'అని ముఖ్యమంత్రి తెలిపారు.

### రాష్ట్ర రైతులకు పెద్ద పండుగ: భట్టి

రాష్ట్రంలో ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ చేస్తున్న తెలంగాణ వైపు దేశం మొత్తం ఆశ్చర్యంగా చూస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా ఒకేసారి రూ.2 లక్షల రుణమాఫీ చేసిన చరిత్ర లేదని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఇది పెద్ద పండుగ అని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీల్లో ఐదు గ్యారంటీలు ఇప్పటికే అమలు చేయడంతో పాటు ఈ రోజు రైతు రుణమాఫీ అమలు చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టుకుందని అన్నారు. ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చి రూ.7 లక్షల కోట్ల అప్పుతో తమకు అప్పజెప్పినప్పటికీ రూపాయి రూపాయి పోగేసి రుణమాఫీ అమలు చేసి చూపిస్తున్నామని చెప్పారు. కాగా రైతు రుణమాఫీ పురస్కరించుకుని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే, పార్టీ అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీకి ధన్యవాదాలు తెలుపుతు సమావేశంలో తీర్మానం చేశారు. కార్యక్రమం చివర్లో కొందరు రైతులకు రుణమాఫీ చెక్కులు సీఎం పంపిణీ చేశారు.

# ఈ సమస్య ఒకరిది కాదు..అందరిదీ

**కుక్కల దాడి ఘటనలపై హైకోర్టు ధర్మాసనం వ్యాఖ్యలు**

**మనుషులపై దాడికి పరిష్కార మార్గం కావాలి**

**నిపుణులను సంప్రదించి నివేదిక ఇవ్వాలని ఆదేశం**

**కుక్కల దాడులు ప్రభుత్వానికి కూడా ఆందోళన కలిగిస్తున్నాయన్న ఏజీ**



హైదరాబాద్: కుక్కల దాడి సమస్య ఒకరిది కాదని, అందరిదీ అని హైకోర్టు అభిప్రాయపడింది. మనుషులపై దాడి చేయకుండా పరిష్కారం కావాలని.. నిపుణులను సంప్రదించి నివేదిక ఇవ్వాలని జంతు జననాల నియంత్రణ కమిటీని ఆదేశించింది. వీధి కుక్కలకు స్టెరిలైజ్ చేసి శిశువులు, వృద్ధులపై దాడులు చేయకుండా నిరోధించలేమని వ్యాఖ్యానించింది. దాడులు చేయకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో ప్రణాళిక రూపొందించాలని ఆదేశించింది. జీహెచ్ఎంసీ, రాష్ట్ర ప్రభుత్వం, జంతు సంరక్షణ సంస్థలు, జంతు జనన నియంత్రణ కమిటీలు పటిష్ట పరిష్కారం చూపి.. పసికందులపై వీధికుక్కలు దాడి చేసి చంపేస్తున్న ఘటనలను అరికట్టేందుకు మార్గం వెతకాలని చెప్పింది. జూన్ 28న పటాన్‌చెరు ఇస్నాపూర్‌లో వీధి కుక్కల దాడిలో 8 ఏళ్ల బాలుడు విశాల్ మృతి చెందాడు. బిహార్‌కు చెందిన వీరి కుటుంబం పొట్టకూటి కోసం రాష్ట్రానికి వచ్చింది. కాలకృత్యాలు తీర్చుకోవడానికి వెళ్లిన బాలుడిపై కుక్కలు దాడి చేశాయి. తీవ్రంగా గాయపడిన బాలుడు అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ దారుణంపై వార్తా పత్రికల్లో వచ్చిన కథనాలను హైకోర్టు సుమోటోగా విచారణకు స్వీకరించింది. గతంలో ఇదే అంశంపై పెండింగ్‌లో ఉన్న పిటిషన్లను దీనికి జత చేయాలని రిజిస్ట్రీని ఆదేశించింది. ఈ పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్ జూకంటి ధర్మాసనం గురువారం మరోసారి విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా జస్టిస్ అలోక్ అరాధే.. హైదరాబాద్‌లో వీధికుక్కల దాడికి గురైన పసికందు వార్త క్లిప్పింగ్‌ను కోర్టు హాల్‌లో చూపించారు. ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడం చాలా దారుణమన్నారు.

### నిబంధనలు అమలు చేస్తున్నాం: ఏజీ

ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపిస్తూ.. 'అనుమమ్ త్రిపాఠి వర్సెస్ కేంద్రం కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలను, జంతు జననాల నియంత్రణ నిబంధనలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోంది. రాష్ట్రంలో 3,79,148 కుక్కలున్నాయి. నిబంధనల ప్రకారం కుక్కలకు స్టెరిలైజేషన్, ఇమ్యూనైజేషన్ చేసి మళ్లీ అదే ప్రాంతంలో వదిలేస్తున్నాం. కుక్కల దాడులు ప్రభుత్వానికి కూడా ఆందోళన కలిగిస్తున్నాయి.

# సవాల్‌కు సిద్ధం

## 13 హామీలూ అమలు చెయ్

## అప్పుడే 6 గ్యారెంటీలు పూర్తి

## ఆగస్టు 15 కల్లా చెప్పినవన్నీ చేస్తే

## చేయలేకపోతే సీఎం పదవికి రిజైన్ చేస్తవా?

## సీఎం రేవంత్ వ్యాఖ్యలపై హరీశ్‌రావు ఫైర్



హైదరాబాద్, జూలై 18 : కాంగ్రెస్ ప్రభుత్వం ఆగస్టు 15లోగా రాష్ట్రంలోని రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేయాలని, 13 హామీలు, ఆరు గ్యారెంటీలను అమలుచేసి చూపిస్తే ఇప్పటికీ తాను రాజీనామా సవాల్‌కు సిద్ధంగా ఉన్నానని మాజీ మంత్రి టీ హరీశ్‌రావు ప్రకటించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో పదవికి రాజీనామా చేయకుండా వెన్నుచూపి పారిపోయింది రేవంత్‌రెడ్డి అని దుయ్యబట్టారు. 'కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం చేస్తానని ప్రకటించి, పారిపోయింది మీరే' అంటూ రేవంత్‌రెడ్డిని ఉద్దేశించి ఎద్దేవా చేశారు. గురువారం ఎక్స్ వేదికగా రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు హరీశ్ కౌంటర్ ఇచ్చారు. 'నిరంతరంగా పారిపోయిన చరిత్ర మీది, నిత్యం ప్రజల పక్షాన నిలిచిన చరిత్ర నాది' అని పేర్కొన్నారు. 'మీరు పదవుల కోసం పెదవులు మూసుకొని కూర్చుంటే, నేను మంత్రి, ఎమ్మెల్యే పదవులను తృణప్రాయంగా భావించి రాజీనామా చేసిన. నాకు పదవులు, రాజీనామాలు కొత్తకాదు, ప్రజలకు, రైతులకు, పేదలకు, అణగారిన వర్గాలకు నా వల్ల మంచి జరుగుతుందంటే నేను ఎన్నిసార్లు పదవులకు రాజీనామా చేసేందుకైనా వెనుకాడను' అని స్పష్టం చేశారు. 'మరోసారి చెబుతున్నా.. ఆగస్టు 15 వరకు రాష్ట్రంలోని రైతులందరికీ 2 లక్షల రుణమాఫీ, ఆరు గ్యారెంటీలు (అందులోని 13 హామీలు) సంపూర్ణంగా అమలు చేసి చూపించు..'నేను రాజీనామాకు సిద్ధం, అమలు చేయని పక్షంలో నువ్వు సిద్ధమా?' అంటూ రేవంత్‌రెడ్డికి సవాల్ విసిరారు.

# ఎంపీడీవో కోసం ప్రత్యేక బృందాల గాలింపు

## ఎంపీడీవో కోసం గాలిస్తున్న ఎన్డీఆర్ఎఫ్ బృందాలు



పెనమలూరు, జూలై 18 : పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం ఎంపీడీవోగా విధుల నిర్వహిస్తూ అదృశ్యమైన మండవ వెంకట రమణారావు కోసం ప్రత్యేక బృందాలతో గాలిస్తున్నట్టు కృష్ణా జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర్‌రావు గురువారం తెలిపారు. ప్రాథమిక దర్యాప్తు మేరకు రమణారావు మాధవాయిపాలెం ఫెర్రీ విషయంలో 55 లక్షల బకాయిల విషయంలో తీవ్ర ఒత్తిడికి గురైనట్టు తెలిసిందని ఎస్పీ తెలిపారు. అలాగే కొన్ని ఫోన్‌ల నుంచి కాల్స్ వచ్చినట్లు, ఆ కాల్స్ విషయంలో మరింత ఒత్తిడికి గురైనట్టు, కొంత డబ్బును ఆ కాలర్స్‌కు బ్యాంకు ద్వారా జమ చేసినట్టు తెలిసిందన్నారు. వీటన్నింటి మీద పూర్తి స్థాయి దర్యాప్తు జరుగున్నట్టు ఎస్పీ తెలిపారు. ఈ కేసు దర్యాప్తు, గాలింపు చర్యలకు ప్రత్యక్ష పర్యవేక్షణలో నలుగురు డీఎస్పీలు, నలుగురు సీఐలు, 15 మంది ఎస్సైలు, 150 మంది సిబ్బంది పని చేస్తున్నారని తెలిపారు. ఈ మొత్తం దర్యాప్తును పశ్చిమ గోదావరి జిల్లా ఎస్పీఅద్నాన్ నయీం అస్మి సహకారంతో ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్ పర్యవేక్షిస్తున్నట్టు ఎస్పీ తెలిపారు. అదృశ్యమైన ఎంపీడీవో సమాచారాన్ని 9440797400, 9440627051, 9491063910 నంబర్లకు తెలియపరచాలని కోరారు.

# మిగతా శ్వేతపత్రాలు సభలోనే!

జరుగుతుంది. ప్రజలకు వాస్తవాలు అర్థమవుతాయి. మేం ప్రజాస్వామ్యబద్ధంగా చర్చ నిర్వహించాలనుకుంటున్నాం. దానికి ఇది ఉపకరిస్తుంది' అని ప్రభుత్వ ముఖ్యుడొకరు చెప్పారు. సభలో మొదటి రోజు ఉభయసభల సభ్యులనుద్దేశించి గవర్నర్ అబ్దుల్ నజీర్ ప్రసంగిస్తారు. రెండో రోజు ఆయన ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చించి ఆమోదిస్తారు. మిగిలిన మూడ్రోజుల్లో రోజుకో శ్వేతపత్రాన్ని సభలో ప్రవేశపెట్టి.. అదే రోజు దానిపై చర్చ పూర్తి చేయాలని భావిస్తున్నారు. 26వ తేదీతో సమావేశాలు ముగుస్తాయి. తిరిగి సెప్టెంబరులో పూర్తి స్థాయి బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని సర్కారు యోచిస్తోంది.



# పరీక్ష కేంద్రాల వారీగా నీట్ ఫలితాలు

న్యూఢిల్లీ, జూలై 18: నీట్ పేపర్ లీకేజీపై దాఖలైన పిటిషన్లపై విచారణ జరుపుతున్న సుప్రీంకోర్టు గురువారం జాతీయ పరీక్షల నిర్వహణ సంస్థ(ఎన్‌టీఏ)కు కీలక ఆదేశాలు జారీ చేసింది. పరీక్ష కేంద్రాలు, నగరాల వారీగా ఫలితాలను ప్రకటించాలని స్పష్టం చేసింది. శనివారం మధ్యాహ్నం 12 గంటల్లోపు ఫలితాలను వెబ్‌సైట్‌లో అందుబాటులో పెట్టాలని సూచించింది. విద్యార్థుల గుర్తింపును బహిర్గతం చేయొద్దని పేర్కొంది. నీట్-యూజీ పరీక్షలు మే 5న దేశవ్యాప్తంగా జరగ్గా.. పట్నా, హజారీబాగ్‌లలో పేపర్ లీకేజీ కేసులు నమోదయ్యాయి. గుజరాత్‌లోని గోద్రా, మరికొన్ని ప్రాంతాల్లో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు రావడంతో.. సీబీఐ దర్యాప్తునకు కేంద్రం ఆదేశించిన విషయం తెలిసిందే..! దీంతో మే 5న జరిగిన నీట్ పరీక్షను రద్దు చేయాలని, తిరిగి పరీక్షను నిర్వహించాలని కోరుతూ పలువురు విద్యార్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఎన్‌టీఏ దాఖలు చేసిన వ్యాజ్యాన్ని కలుపుకొని.. మొత్తం 40 పిటిషన్లను కలిపి విచారిస్తామని సుప్రీంకోర్టు ప్రకటించింది. ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్, జస్టిస్ జేబీ పార్థివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాల ధర్మాసనం ఈ పిటిషన్లపై విచారణ చేపట్టింది. ఈ నెల 11న జరిగిన విచారణలో సీబీఐ, ఎన్టీఏ వాదనలను నమోదు చేసుకుంది. గురువారం మరోమారు విచారణ చేపట్టింది. శనివారం ఫలితాలను నగరాలు, పరీక్ష కేంద్రాల వారీగా విడుదల చేయాలని జస్టిస్ డీవై చంద్రచూడ్ ఈ సందర్భంగా ఎన్టీఏను ఆదేశించారు. ఈ నెల 22న మరోమారు విచారణ చేపడతామని సూచించారు. పేపర్ లీకేజీ దేశంలోని అన్ని ప్రాంతాల్లో జరగలేదని అభిప్రాయపడ్డ ధర్మాసనం.. కేవలం పట్నా, హజారీబాగ్‌కే పరిమితమైనట్లు వెల్లడించింది. గుజరాత్, ఇతర ప్రాంతాల్లో పేపర్ లీక్ అవ్వలేదని చెప్పలేమని పేర్కొంది. గోద్రాలో కేవలం అభ్యర్థుల తరఫున ఇతరులు ఓఎంఆర్ షీట్లను నింపినట్లు తేలిందని వివరించింది. పిటిషనర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. "పేపర్ లీకేజీ అనేది దేశవ్యాప్తంగా జరగలేదు. అలా జరిగిందనడానికి వేర్వేరు నగరాల్లో కాంటాక్ట్‌లను గుర్తించలేదు. లక్షల మంది విద్యార్థులు ఈ కేసు తీర్పు కోసం ఎదురు చూస్తున్నారు. పరీక్ష పవిత్రత విస్తృత స్థాయిలో దెబ్బతిన్నదని గుర్తిస్తేనే మరోమారు పరీక్ష నిర్వహణకు ఆదేశాలు జారీ చేయగలం. దీనిపై సీబీఐ దర్యాప్తు జరుగుతోంది. సీబీఐ ఇప్పటి వరకు మాకు చెప్పిన దర్యాప్తు వివరాలను మేం బహిర్గతం చేశాం" అని వ్యాఖ్యానించింది. ప్రశ్నపత్రం లీకేజీ కొన్ని కేంద్రాలకే పరిమితమైందా? లేదా దేశవ్యాప్తంగా వ్యాపించిందా? అనే విషయాలు తెలియాలంటే.. పరీక్ష కేంద్రాల వారీగా ఫలితాల విడుద ల కీలకమని అభిప్రాయపడింది.

### సీబీఐ అదుపులో ఎయిమ్స్ విద్యార్థులు

నీట్ ప్రశ్నపత్రం లీకేజీ కేసును దర్యాప్తు చేస్తున్న సీబీఐ గురువారం పట్నాలోని ఎయిమ్స్‌లో చదువుతున్న నలుగురు విద్యార్థులను అదుపులోకి తీసుకుంది. వీరిలో ఎంబీబీఎస్ మూడో సంవత్సరం చదువుతున్న చందన్‌సింగ్, రాహుల్ అనంత్, కుమార్ షాను, రెండో సంవత్సరం విద్యార్థి కరణ్ జైన్ ఉన్నా రు. "సీబీఐ అధికారులు హాస్టల్ గదుల్లోనే విద్యార్థులను విచారించారు. ఆ తర్వాత ఆ గదులకు సీల్ వేసి, విద్యార్థులను తమ వెంట తీసుకెళ్లారు" అని పట్నా ఎయిమ్స్ డైరెక్టర్ జీకే పాల్ తెలిపారు. అయి తే.. ఈ కేసులో సీబీఐ ఇటీవల అరెస్టు చేసిన పంకజ్ కుమార్ అలియాస్ ఆదిత్య అనే ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్‌తో ఈ నలుగురు విద్యార్థులకు సంబంధాలు ఉండొచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



# ఏపీకి చేయూత ఇవ్వండి

## కేంద్ర మంత్రులకు సత్యకుమార్ వినతి

న్యూఢిల్లీ, జూలై 18 : ఆంధ్రప్రదేశ్ పునర్ నిర్మాణానికి చేయూత ఇవ్వాలని కేంద్ర మంత్రులను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ కోరారు. గత ఐదేళ్లలో ఏపీలోని అన్ని రంగాలు విధ్వంసానికి గురయ్యాయని కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. గురువారం ఢిల్లీలో కేంద్ర మంత్రులు గిరిరాజ్ సింగ్, భూపేంద్ర యాదవ్, నితిన్ గడ్కరీలను కలిసి వినతిపత్రాలు అందజేశారు. రాష్ట్రంలో చేనేత వస్త్రాల ఉత్పత్తులు పెంచేందుకు చేయూత ఇవ్వాలని కోరారు. ధర్మవరం, వెంకటగిరి, మంగళగిరిల ప్రత్యేకతలను వివరించారు. ధర్మవరంలో సిల్క్ పార్క్, మంగళగిరిలో టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు చేయాలని కోరారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటు పడిందని, పర్యావరణ ఉల్లంఘనలు జరిగాయని తెలిపారు. విశాఖపట్నం రుషికొండపై వందల కోట్లు ఖర్చు పెట్టి ఒక కుటుంబం కోసం ప్యాలెస్ కట్టారని, ఆ విషయాన్ని తీవ్రంగా పరిగణించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం





## స్కూల్ యూనిఫామ్ పంపిణీ చేసిన మాజీ ఉప సర్పంచ్

సంగారెడ్డి జిల్లా ఝరసంగం మండలం జన సముద్రం ప్రతినిధి:- కథనం 18జులై. ఝరసంగం:- మండలం పరిధిలో ప్యాలవరం గ్రామంలో స్థానిక గ్రామ మాజీ ఉపసర్పంచ్ మాణిక్యం యాదవ్, స్కూల్ విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం బడులలో యూనిఫామ్, పాఠ్యపుస్తకాలు, మధ్యాహ్న భోజనం, అన్ని సౌకర్యంగా ఉంటాయి, తల్లిదండ్రులు వారి యొక్క పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పిం చాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన కోరారు. ఇందులో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్, విద్యార్థులు, పాల్గొన్నారు.



## కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ గా శేఖర్ రావుకు అవకాశం ఇవ్వాలి

జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్:

రాబోయే కరీంనగర్ ,మెదక్ ,నిజామాబాద్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రైవేటు విద్యాసంస్థల, ఉపాధ్యాయుల సమస్యల కోసం తీవ్రంగా కృషి చేస్తున్న ట్రస్మా రాష్ట్ర నాయకులు యాదగిరి శేఖర్ రావుకు విద్యావంతులు ఈసారి అవకాశము ఇవ్వాలని ట్రస్మా హుజురాబాద్ అధ్యక్షులు వకులాభరణం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ఆయన హుజురాబాద్ లో విలేకరులతో మాట్లాడుతూ.... గత పట్టభద్రుల ఎన్నికల సమయంలో పోటీ చేయడానికి ముందుకు వచ్చిన యాదగిరి శేఖర్ రావును అప్పటి ఉద్యోగ సంఘ నాయకుడు మామిళ్ల చంద్రశేఖర్ గౌడ్ కు మద్దతుగా ఉపసంహరించుకున్నారని అన్నారు. రాబోయే పట్టభద్రుల ఎన్నికల్లో ప్రైవేటు విద్యాసంస్థల, ఉపాధ్యాయుల నిరుద్యోగుల సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్న యాదగిరి శేఖర్ రావు అభ్యర్థి అయితే సమస్యలు ప్రభుత్వంతో పోట్లాడి పరిష్కరిస్తారని అందుకే ట్రస్మా ఆయనకు మద్దతు నిస్తుందని ఆయన అన్నారు. పట్టభద్రుల నియోజకవర్గాల లో ఉన్న అన్ని ట్రస్మా సభ్యులు , ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులంతా ఆయనకు మద్దతుగా నిలుస్తారని అన్నారు. ఈ సమావేశంలో ట్రస్మా హుజురాబాద్ నియోజకవర్గం నాయకులు బత్తుల రాజ్ కుమార్, జిల్లా నాయకులు మాడిశెట్టి ప్రసాద్, హుజురాబాద్ ప్రధాన కార్యదర్శి రవీందర్ రెడ్డి, కోశాధికారి కోటేశ్వర్ యాదవ్ విజయపాల్ రెడ్డి గోపాల్ వెంగళరావు తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ కంచి కామకోటి మెడికల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత ప్రాథమిక కంటి పరీక్షలు

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.18,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలంలోని మాదారం గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో శంకర కంటి ఆసుపత్రి నానక్ రామ్ గూడ (శ్రీ కంచి కామకోటి మెడికల్ ట్రస్ట్ )మరియు జిల్లా అంతత్వ నివారణ సంస్థ%డ% సురేఖ ఐ కేర్ అండ్ ఆప్టికల్స్ పీర్జాదిగూడ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో కంప్యూటర్ చే ఉచిత ప్రాథమిక కంటి పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి దాదాపుగా 60మంది హాజరు కావడం జరిగింది. ఈ శిబిరంలో 10 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని గుర్తించడం జరిగింది. వీరికి త్వరలో ఉచితంగా కంటి ఆపరేషన్లు నిర్వహిస్తామని క్యాంపు నిర్వహకులు డాక్టర్ తవుటం ఉమామహేశ్వర్ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది శ్రీకళ,కోఆర్డినేటర్ బాలరాజు ,ఎండి మాజీద్ మరియు గ్రామ స్పెషల్ ఆఫీసర్ బి.నర్సింహారెడ్డి,గ్రామ పంచాయతీ కార్యదర్శి కె. సుధాకర్,కారోపర్ నవనీత,గ్రామ పెద్దలు,మరియు గ్రామప్రజలు పాల్గొన్నారు.



## రైతు రుణమాఫీలిరైతులకు కొండంత భరోసా

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ జూలై 18:రైతు రుణమాఫీ పథకాన్ని అమలుచేస్తున్న సందర్భంగా ఈరోజు మల్కాజిగిరి చౌరస్తాలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశాల మేరకు బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం టపాకాయలు పేల్చి సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జీవన్ రెడ్డి, బి కే శ్రీనివాస్, సంతోష్ రాందాస్, కొండ గౌడ్, నరేందర్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు జీడి సంపత్ గౌడ్, ఉమేష్ సింగ్, వైనాల ప్రవీణ్, పంజా శ్రీనివాస్ యాదవ్, వినోద్ యాదవ్,ఉమేష్ సింగ్,యూత్ అధ్యక్షుడు జీడీ చరణ్ జిత్ గౌడ్, సనాది శంకర్,సురేష్ సింగ్,కన్నే మాల నాగరాజు, సత్యమూర్తి,బాబు, సత్యనారాయణ ,బ్రహ్మయ్య, చెన్నరెడ్డి, రొజా రమణి,లత,మైమొదా బేగం,శారదా,కనకలక్ష్మి,మంద భాస్కర్,మెహిన్,శంకర్ రావు,భాగ్యరాణి, యాదగిరి ఇస్తారి,హరి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలనలో రైతన్నకు మాట ఇచ్చాం నిలబెట్టుకున్నాం-ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యేబీర్ల ఐలయ్య

### తుర్కపల్లి మండలంలో రైతులతో రుణమాఫీ స్వాలాభిషేకం సంబరాల లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య



యాదాద్రి భువనగిరి ప్రతినిధి జన సముద్రం: కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారంగా ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒకేసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేయడం రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన కార్యక్రమం అని ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య అన్నారు.రైతు రుణమాఫీ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో రైతుల కలసి సంబరాల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. తుర్కపల్లి చౌరస్తా నుండి రైతు వేదిక వరకు 5వేల మంది తో ర్యాలీ నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టివిక్రమార్క గార్ల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి ఆలేరు నియోజకవర్గం రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారు మాట్లాడుతూ.రైతులు ఆత్మగౌరవంతో తలెత్తుకొని బతకాలనే ఉద్దేశంతో తమ ప్రభుత్వం ఒకేసారి రెండు లక్షలు రుణమాఫీ అమలు చేస్తున్నదని తెలిపారు. 2014లో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం ధనిక రాష్టంలో రుణమాఫీని ఏడాదికి 25వేల చొప్పున నాలుగు విడతలుగా లక్ష రూపాయలు మాత్రమే అమలు చేసిందన్నారు. 2018లో మరో సారి అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ ప్రభుత్వం ఐదేండ్లు అధికారంలో ఉన్నప్పటికీ రుణమాఫీ అమలు చేయలేదన్నారు. ధనిక రాష్ట్రాన్ని బిఆర్ఎస్ చేతిలో పెట్టినప్పటికీ రుణమాఫీనిఅమలు చేయడంలో వైఫల్యంచెందిన గత పాలకులు కాంగ్రెస్ అమలు చేస్తున్న రుణమాఫీపై అవాక్కులు చెవాకులు పేల్చడం,అభాండాలు మోపే ప్రయత్నం చేయడం దుర్మార్గమన్నారు. ఆగస్టు 15లోగా మిగతా లక్ష రూపాయలు రుణమాఫీ డబ్బులను రైతుల ఖాతాల్లో తమ ప్రభుత్వం జమ చేస్తుందని తెలిపారు..రూ.7 లక్షల కోట్లు అప్పులు ఉన్న ఈ రాష్ట్రంలో ఒకేసారి రూ.రెండు లక్షలు రుణమాఫీ చేయడం ఆర్థిక భారం అయినప్పటికీ ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధ తకు నిదర్శనం అన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. తెలుపు రేషన్ కార్డు ఉన్న రైతులకు మాత్రమే రుణమాఫీ అమలు చేస్తారని టీఆర్ఎస్, బిజెపి నాయకులు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గృహ జ్యోతి పథకానికి ఇప్పటివరకు రూ.635 కోట్ల 52 లక్షలు విద్యుత్ సంస్థలకు చెల్లించిందన్నారు.రాజీవ్ ఆగ్యశ్రీ పథకం వల్ల ఏడు నెలల కాలంలో 40 లక్షల మందికి లబ్ధి చేకూరిందన్నారు. ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీకి రూ.280 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. రైతు రుణమాఫీని పండుగ వాతావరణంలో నిర్వహించుకున్నామం8 వెల్లడించారు.ప్రతి మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా నుంచి రైతు వేదికల వరకు బైక్ ర్యాలీలు, ఎడ్ల బండ్ల తో, ట్రాక్టర్లతో ర్యాలీలు నిర్వహిస్తున్నారని తెలిపారు. రైతులకు రుణమాఫీ చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, మంత్రులకు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## అల్ఫోర్ జీనియస్ స్కూల్‌లో హౌస్ ఎలక్షన్

జనసముద్రం న్యూస్ (హుజురాబాద్):ఈరోజు జరిగిన హుజరాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ స్కూల్ ఇంగ్లీష్ మీడియం నందు మోడల్ ఎలక్షన్స్ అనగా హౌస్ ఎలక్షన్స్ నిర్వహించడం జరిగినది. దీనిని ఉద్దేశించి ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత అయిన డాక్టర్ వి. నరేందర్ రెడ్డి గారు విద్యార్థులలో నాయకత్వ భారతీయ ఎన్నికల విధానం గురించి అవగాహన కల్పించడం జరిగినది మరియు వారిలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం అదే కాకుండా ఓటు హక్కు యొక్క ప్రాధాన్యత గురించి పిల్లలకు అవగాహన కల్పించారు.ప్రజాస్వామ్య పద్ధతుల అవగాహన:లి విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియ, ఓటింగ్ పద్ధతులు మరియు ప్రజాస్వామ్య వ్యవస్థ పట్ల అవగాహన కలిగించటం.నేతృత్వ లక్షణాల అభివృద్ధి:లి విద్యార్థులు నేతృత్వం తీసుకోవడం, ప్రచారం చేయడం, మరియు వాదనలను సమర్థంగా ప్రదర్శించడం ద్వారా నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసుకోవడం.పౌర బాధ్యతా గుణాలు:లి ఒక సమాజంలో సభ్యులుగా ఎలా వ్యవహరించాలో, మరియు ఓటు హక్కు వినియోగం వంటి పౌర బాధ్యతలపై అవగాహన కలిగించటం.నిర్ణయాత్మకత:లి విద్యార్థులు తమ అభిప్రాయాలను బలంగా మరియు సమర్థవంతంగా చెప్పడంలో నిర్ణయాత్మకతను పొందడం.సహకార మరియు సహన విధానాలు:లి తమ సహ విద్యార్థులతో కలిసి పనిచేయడం, మరియు ప్రత్యర్థులపట్ల సహనాన్ని, గౌరవాన్ని పెంపొందించటం.ఈ ఉద్దేశాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, సామాజిక మరియు పౌర బాధ్యతలు అవగాహన కలిగించడానికి ముఖ్యమైనవి. ఈ కార్యక్రమంలో పాఠశాల యొక్క ప్రిన్సిపాల్, వాయిస్ ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు అంతేకాకుండా ముఖ్యమైన తల్లిదండ్రులు పాల్గొన్నారు. జీనియస్ స్కూల్‌లో హౌస్ ఎలక్షన్....జనసముద్రం న్యూస్ (హుజురాబాద్): ఈరోజు జరిగిన హుజరాబాద్ పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ స్కూల్ ఇంగ్లీష్ మీడియం నందు మోడల్ ఎలక్షన్స్ అనగా హౌస్ ఎలక్షన్స్ నిర్వహించడం జరిగినది. దీనిని ఉద్దేశించి ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత అయిన డాక్టర్ వి. నరేందర్ రెడ్డి గారు విద్యార్థులలో నాయకత్వ భారతీయ ఎన్నికల విధానం గురించి అవగాహన కల్పించడం జరిగినది మరియు వారిలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం అదే కాకుండా ఓటు హక్కు యొక్క ప్రాధాన్యత గురించి పిల్లలకు అవగాహన కల్పించారు.ప్రజాస్వామ్య పద్ధతుల అవగాహన:లి విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియ, ఓటింగ్ పద్ధతులు మరియు ప్రజాస్వామ్య వ్యవస్థ పట్ల అవగాహన కలిగించటం.నేతృత్వ లక్షణాల అభివృద్ధి:లి విద్యార్థులు నేతృత్వం తీసుకోవడం, ప్రచారం




చేయడం, మరియు వాదనలను సమర్థంగా ప్రదర్శించడం ద్వారా నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసుకోవడం.పౌర బాధ్యతా గుణాలు:లి ఒక సమాజంలో సభ్యులుగా ఎలా వ్యవహరించాలో, మరియు ఓటు హక్కు వినియోగం వంటి పౌర బాధ్యతలపై అవగాహన కలిగించటం.నిర్ణయాత్మకత:లి విద్యార్థులు తమ అభిప్రాయాలను బలంగా మరియు సమర్థవంతంగా చెప్పడంలో నిర్ణయాత్మకతను పొందడం.సహకార మరియు సహన విధానాలు:లి తమ సహ విద్యార్థులతో కలిసి పనిచేయడం, మరియు ప్రత్యర్థులపట్ల సహనాన్ని, గౌరవాన్ని పెంపొందించటం.ఈ ఉద్దేశాలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం, సామాజిక మరియు పౌర బాధ్యతలు అవగాహన కలిగించడానికి ముఖ్యమైనవి. ఈ కార్యక్రమంలో పాఠశాల యొక్క ప్రిన్సిపాల్, వాయిస్ ప్రిన్సిపాల్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయురాలు అంతేకాకుండా ముఖ్యమైన తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రహదారి పైకి... మురుగు, వరద నీరు

- స్తంభించిన రాకపోకలు
- చిన్నపాటి వర్షానికే కాలువలను తలపిస్తున్న రహదారులు
- పక్కా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలంటున్న ఆయా కాలనీల ప్రజలు
- నీటి మునిగిన రహదారులను పరిశీలించిన ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం జూలై 18 (జన సముద్రం న్యూస్ ) గోదావరి వరదలంటేనే భద్రాచలం ప్రాంత ప్రజల గుండెల్లో ఆందోళన నెలకొనే విధంగా ఉంది ప్రస్తుత పరిస్థితి. ప్రతి ఏడాది వర్షాకాలం గడిచిపోతే చాలనే విధంగా గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అభిప్రాయ పడుతున్నారు. వర్షాకాలం ప్రారంభమై కొంత కాలం గడిచినా ఇంకా జూలై, ఆగస్టు మాసాలు గడిస్తే చాలు ఈ ఏడాది వరదల నుంచి బయట పడతానే ఆలోచనలో పట్టణ ప్రజలు ఉన్నారంటే అతిశయోక్తి కాదు. ప్రధాన రహదారిపైకి చేరిన మురుగు, వరద నీరు భద్రాచలం పట్టణంలో సరైన డ్రైనేజీ వ్యవస్థలేక వర్షం పడితే ఆయా ప్రాంతాల్లోని వర్షపు నీరు, మురుగు డ్రైనేజీ నీరంతా ప్రధాన రహదారిపైకి చేరుతుంది. దీని వలన రహదారి స్తంభించి రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. చర్ల రోడ్లోని కె.కె. ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న ప్రధాన రహదారి పైకి ఆయా కాలనీల నుంచి వచ్చే మురుగు, వర్షపు నీరు చేరి వరదలను తలపించేలా ప్రవహిస్తుంది. సుమారు 4 అడుగుల మేర వరద నీరు ప్రధాన రహదారిపైకి చేరి ప్రవహిస్తుంది. దీంతో వాహనదారులు, పాదాచారులు ఈ మార్గం గుండా



వెళ్ళాలంటే ఇబ్బందికరంగా ఉంది. వాజేడు, వెంకటాపురం, చర్ల, దుమ్ముగూడెం మండలాల ప్రజలతో కన్నాయిగూడెం, ఎటపాక మండలాల ప్రజలు భద్రాచలం రావాలంటేనే కష్టతరంగా మారింది. భద్రాచలం నుండి కూడా చర్ల మార్గం వైపు వెళ్ళే పరిస్థితి లేదు.

### పక్కా డ్రైనేజీలను ఏర్పాటు చేయాలి....

ప్రతి ఏడాది వర్షాకాలంలో ఇదే సమస్య ఏర్పడుతుందని భద్రాచలం పట్టణంలోని అన్ని కాలనీలకు పక్కా డ్రైనేజీలను ఏర్పాటు చేయాలని పట్టణంలోని రాజుపేట, సుభాష్నగర్ కాలనీ, ఏఎంసీ కాలనీ, కొత్తకాలనీ, జగదీష్ కాలనీల ప్రజలు కోరుతున్నారు. అసలే వర్షాకాలమంటేనే గోదావరి వరదలతో భయాందోళన చెందుతున్నామని, దానికితోడు డ్రైనేజీలు ఏర్పాటు చేయక మురుగు నీరంతా ప్రధానర హదారిపై చేరి నడిచేందుకు వీలు లేకుండా ఉందన్నారు. అలాగే మురుగు నీరు రహదారులపైకి చేరి ప్రవహించడం వలన వ్యాధులు సంక్రమించే ప్రమాదం ఉందని ఆయా కాలనీల ప్రజలు వాపోతున్నారు. ప్రభుత్వం, అధికారులు మా కాలనీల్లో పక్కా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

### నీట మునిగిన ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్యే తెల్లం...

గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షంతో వర్షపు నీరు, మురుగు నీరు ప్రధాన రహదారులపైకి చేరి ప్రవహిస్తుండటంతో ఆయా ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు గురువారం ఉదయం చర్ల రోడ్లో నీట మునిగిన రహదారిని పరిశీలించారు. తక్షణ చర్యల నిమిత్తం అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. పక్కా డ్రైనేజీ వ్యవస్థ ఏరాటు గురించి అధికారులతో చర్చించారు. ఎవరూ ఆందోళన చెందవద్దని, వరద ముంపునకు సంబంధించి ఏ సమస్య ఉన్నా తనను సంప్రదించాలని సూచించారు.

## వ్యక్తి ప్రాణాలు కాపాడిన ట్రాఫిక్ సిబ్బందిని అభినందించిన రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపిఎస్

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ జూలై 18: ప్రతినిధి విధి నిర్వహణలో సమయ స్ఫూర్తిని ఇలాగే కొనసాగించాలని రాచకొండ సిపి సుధీర్ బాబు ఐపిఎస్ గారుసూచించారు.వ్యక్తి ప్రాణాలు కాపాడిన వనస్థలిపురం ట్రాఫిక్ సిబ్బందిని రాచకొండ కమిషనరేట్ నెరడ్మెట్ కార్యాలయంలో సిపి వారిని రివార్డు లతో అభినందించారు ఈ 15 వ తేదీన మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జిల్లేల గుడా ఆర్ సి ఐ రోడ్డు వద్ద కడ్తాల్ వెళ్తున్న వెంకటేష్ అనే వ్యక్తి తన మహేంద్ర కే యూ వి కారులో ఏసీ నుండి అకస్మాత్తుగా మంటలు రావడంతో, అది గమనించిన అక్కడే విధులు నిర్వహిస్తున్న వనస్థలిపురం ట్రాఫిక్ సిబ్బంది నర్సింగ్ రావు, కృష్ణ మరియు సాయిరామ్ లు కారు నడుపుతున్న వ్యక్తిని అప్రమత్తం చేసి, కారు ఆపి అతని ప్రాణాలు కాపాడారు. వెంటనే మంటలు ఎక్కువగా రావడంతో అటుగా వాహనాలు వెళ్లకుండా ఆపడంతో ఎవరికి ప్రాణ నష్టం జరగలేదు. వెంటనే ఫైర్ సిబ్బందికి ఫోన్ చేసి సమాచారం ఇచ్చి, ఆలస్యం చేయకుండా, అటుగా వెళుతున్న ఒక వాటర్ ట్యాంకర్ తో మంటలు అదుపులోకి తీసుకుని రావడానికి కృషి చేశారు. తక్షణమే స్పందించి, ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా వ్యవహరించిన ట్రాఫిక్ సిబ్బంది సమయస్ఫూర్తి ని అభినందించిన కమిషనర్ ముందు ముందు కూడా విధి నిర్వహణలో ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని



సూచించారు. ఎల్బీనగర్ ట్రాఫిక్ డిసిపి .వి. శ్రీనివాస్ మరియు వనస్థలిపురం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ డి . వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మంచి పనికి రివార్డ్.. లేకపోతే పనిష్మెంట్ : సిపి రాచకొండ సుధీర్ బాబు ఐపిఎస్

మల్కాజ్గిరి జనసముద్రం న్యూస్ జూలై 18: ప్రతినిధి

రాచకొండ పరిధిలో పనిచేస్తున్న అధికారులు మంచి పని చేస్తే వారికి రివార్డ్ ఇస్తామని లేకపోతే పనిష్మెంట్ ఇస్తామని సిపి రాచకొండ సుధీర్ బాబు ఐపిఎస్ హెచ్చరించారు.సంస్థాన్ నారాయణపూర్ పొలిస్టేషన్ లో పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ బాధితుల నుండి లంచం తీసుకున్నట్లు వివిధ సోషల్ మీడియాలో వచ్చిన వార్తల మీద విచారణ జరిపి సూర్య నారాయణను రాచకొండ సిపి ఈరోజు సస్పెండ్ చేశారు.



## రైతు నీ రాజు గా చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

జన సముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్ :

తెలంగాణలో రైతును రాజుగా చూడడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని టిపిసిసి ఎస్సీ సెల్ స్టేట్ కన్వీనర్ ఇమ్మడి దయాకర్ అన్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పట్ల చూపిస్తున్న ప్రేమను తెలంగాణలో ఉన్న రైతులందరికీ రుణమాఫీ చేసినందుకు ప్రతి రైతు గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు .కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను తూచ తప్పకుండా నెరవేరుస్తారని అన్నారు .ఇవాళ రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ రైతు అప్పు తీర్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ కి దక్కుతుందని అని వ్యవసాయం దండగని చెప్పిన వారికి ఇవాళ ప్రతి పల్లెలో పండగ వాతావరణం నెలకొంది ఆనాడు వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో శ్రీ రాహుల్ గాంధీ ,రేవంత్ రెడ్డి రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పింది చెప్పినట్టుగా చేసి చూపించిన ఘనత కాంగ్రెస్ పార్టీదని అన్నారు ఈ కార్యక్రమంలో తిప్పారపు భువనచంద్ర ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర కుమార్, రోంటాల లింగయ్య ,బత్తుల రాజలింగు ప్రజాసంఘాల నాయకులు అరుకుటి విష్ణు ,పాల్గొన్నారు



## ఘనంగా మాజీ ఎంపిపి ఎరుకల సుధాకర్ గౌడ్ జన్మదిన వేడుకలు

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై.18,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం రాయరావుపేట్ గ్రామంలో తాజా మాజీ ఎంపిపి ఎరుకల సుధాకర్ గౌడ్ జన్మదిన సందర్భంగా మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు శాలువాతో సత్కరించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ %ు% పిఎసిఎస్ డైరెక్టర్ సంకూరి నాగరాజు,తాజా మాజీ సర్పంచ్లు తలబోయిన గణేష్ యాదవ్,వరిగంటి కుమార్,మాజీ ఎంపిటిసి ఎరుకల బాలకృష్ణ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు పంజాల సతీష్ గౌడ్,బొర్ర రమేష్,వెంకటేష్ నాయక్,ఎరుకల నాగరాజు గౌడ్,సంకూరి గణేష్,నరసింహ,ఎరుకల దర్శన్ గౌడ్,రాందాస్,గోదల బాలరాజు గౌడ్,చినాల వెంకటేష్,యూసుఫ్,ఐలయ్య,హరిచంద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## శభాష్ హుజురాబాద్ మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు

### పిచ్చికుక్క దాడి నుంచి ప్రజలను అప్రమత్తం చేయడంలో కీలక పాత్ర

### కుక్కను హతమార్చే వరకు రెక్కీ పలువురి ప్రశంసలు

జన సముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్: జమ్మికుంట నుంచి ఓ పిచ్చికుక్క దొరికిన వారిని దొరికినట్టు కరుస్తూ హుజురాబాద్ కి వచ్చింది.హుజురాబాద్ లోకి చొరబడ్డ పిచ్చికుక్క నిమిషాల వ్యవధిలోనే సుమారు 50 మందిని కరిచింది.విషయం తెలుసుకున్న హుజురాబాద్ మున్సిపల్ అధికారులతో పాటు కౌన్సిలర్లు బుధవారం సాయంత్రం కుక్క బారి నుండి ప్రజలను కాపాడేందుకు తమ వంతు కర్తవ్యం నిర్వహించారు.స్థానిక బీ ఆర్ ఎస్ నేతలు మొలుగు పూర్ణచందర్,ముక్క రమేష్ రాత్రంగా ద్విచక్రవాహ నాలపై కట్టెలు పట్టుకుని తిరిగారు.కుక్క దాడిలో మరింత మంది బాధితులు కాకుండా అనుక్షణం వార్డులలో తిరుగుతూ ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేశారు.పిచ్చికుక్క ఆచూకీ కోసం రాత్రంతా రేక్కి నిర్వహించారు.ఎట్టకేలకు గురువారం వేకువజామునే కనిపించింది.మున్సిపాలిటీ సూపర్ వైజర్ ప్రతాప రాజు,రమేష్,కుమార్,తెగించి కుక్కను పట్టుకునే ప్రయత్నం చేసినప్పటికీ రమేష్ కడుపుపై కరిచింది. మున్సిపల్ సానిటరీ సూపర్వైజర్ కిషన్ రావు సిబ్బందిని అప్రమత్తం చేసి కుక్క బారి నుండి ప్రజలను కాపాడేందుకు కృషి చేసారు.చివరికి కుక్కను సిబ్బంది, ప్రజల సహాయంతో మట్టుబెట్టారు.ఈ విషయంలో సహకరించిన మున్సిపల్ కార్యవర్గానికి, అధికారు లకు, సిబ్బందికి ప్రజలు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

# గ్రామ సింహాలు (కుక్కలు) నుండి రక్షణ కల్పించండి.

## రాష్ట్రవ్యాప్తంగా టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని డిమాండ్.






జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 18 జూలైతెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలలో రోజురోజుకు గ్రామసింహాలు (కుక్కలు) సంఖ్య పెరగడంతో కొన్ని గ్రామాలలో కుక్కల దాడిలో పలువురు గాయాలు కావడం, మరి కొంతమంది చిన్నారులు మృత్యువుకు గురికావడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేపింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఫిర్యాదుల నిమిత్తం ఒక టోల్ ఫ్రీ నెంబర్ కాల్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు, ప్రజాసంఘాల నాయకులు, యువజన సంఘాలు, సామాజిక విశ్లేషకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగిన విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు. చిన్నారులపై తరచూ కుక్కల దాడులు పెరుగుతున్న నేపథ్యంలో మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వారు గుర్తు చేశారు. కుక్కల దాడులపై అధ్యయనం చేయాలని బ్లూ,క్రాస్,సిబ్బంది తో పాటు ఇతర స్వచ్ఛంద సంస్థలు, వెటర్నరీ డాక్టర్లతో నిపుణుల కమిటీ ఏర్పాటు చేయాలని కోరారు. కుక్కల బెడదను అరికట్టడానికి గాను స్థానిక ప్రభుత్వ హాస్పిటల్స్ లలో వాటికి రేబీస్ టీకాలు అందుబాటులో ఉండే విధంగా ఏర్పాట్లు కూడా చేయాలి. టీకాలు వేయడం ఇతర భద్రతా పద్ధతులను అనుసరించే విధంగా ఎప్పటికప్పుడు అధికారులు సమయస్ఫూర్తితో తగిన విధంగా స్పందించాలి. ఇటీవలనే హుజురాబాద్ నియోజకవర్గం లో 25 మంది పై కుక్కల దాడి పెరగడంతో నియోజకవర్గం లోనే తీవ్ర భయ భ్రాంతులు నెలకొన్నాయి. జమ్మికుంట మండలంలోని పెద్దంపల్లి గ్రామంలో ఒక శిశువుపై కుక్కలు దాడి చేసిన విషయం తెలిసిందే. కుక్కల దాడుల విషయమై జమ్మికుంట మున్సిపల్ శాఖ సిబ్బంది, అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు ముమ్మరం చేపట్టాలి. తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కాలనీవాసులు, ప్రజలు, యువత, సామాజిక విశ్లేషకులు, సామాజిక కార్యకర్తలు, మేధావి వర్గాలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్యా బోధనకు కృషి: మంత్రి జూపల్లి కృష్ణారావు







సీయం రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ విద్యా బోధనకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలతో ప్రభుత్వ పాఠశాలలకు కొత్త రూపు తీసుకువచ్చిందని లిఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు లి అన్నారు. గురువారం చిన్నంబావి మండలం వెలటూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో రూ. 14.75 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన అమ్మ ఆదర్శ పాఠశాల భవనాన్ని మంత్రి జూపల్లి ప్రారంభించారు. విద్యార్థులతోనూ మాట్లాడారు. విద్యా బోధన ఎలా ఉంది.. మధ్యాహ్న భోజనం బాగుంటుందా.. అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. చక్కగా పాఠాలు విని మంచి మార్కులు సాధించాలని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు ఉపయోగిం చుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలల్లో ఆహ్లాదకరమైన వాతావరణంలో పిల్లలు చదువుకోవాలని ఉద్దేశంతో ప్రభుత్వం వసతుల కల్పన కోసం తాగునీరు, విద్యుత్, బాలికల టాయిలెట్స్ సుందరీకరణ పనులు చేపట్టిందని తెలిపారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో సీఎస్ఆర్ ఫండ్స్ తో అనేక పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేశానని మంత్రి జూపల్లి గారు చెప్పారు. వెలటూర్ హైస్కూల్, ప్రైమరీ స్కూల్ లో వసతుల కల్పనకు రూ. 25 లక్షల కేటాయిస్తున్నట్లు మంత్రి ప్రకటించారు.తల్లిదండ్రులు తమ పిల్లల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని,వారి పర్యవేక్షణ పెంచటం ద్వారా బడిలో చేరే పిల్లల సంఖ్య కూడా పెరుగుతుందని అన్నారు. ప్రైవేటు బడి మోజును తగ్గించి నాణ్యమైన విద్యను అందించే ప్రభుత్వ పాఠశాలల వైపు పిల్లలను చేర్పించేందుకు స్వయం సహాయక సంఘాలు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కొత్త కళ్యాణ్ రావు, మందడి చిదంబర్ రెడ్డి, మండల అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్, ఈదన్న, రాంచంద్రారెడ్డి, బీచుపల్లి యాదవ్, శ్రీనివాసులు, జగదీష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతే దేశానికి వెన్నెముక రైతే రాజు గంగారం రైతు వేదిక లో రుణమాఫీ నిధుల విడుదల కార్యక్రమం



మహబూబాబాద్ 18 జూలై 2024 జనసముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం మండల కేంద్రం లో గల రైతు వేదిక లో ఈ రోజు 18 న సాయంత్రం 4గంటలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్యం విడుదల చేసిన రైతు రుణమాఫీ లక్ష రూపాయల లోపు రుణాల విడుదల ముఖ్యమంత్రి వీడియోకాన్ఫరెన్స్ కార్యక్రమం లో గంగారం మండలం లోని వివిధ గ్రామాల రైతులు అధికంగా పాల్గొన్నారు వ్యవసాయ అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు వీడియోకాన్రెన్స్ లో తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర చరిత్ర లో ఎన్నడూ జరగని విధంగా ఏక కాలంలో లక్ష రూపాయల రైతు రుణమాఫీ చేయడం అంటే దేశ చరిత్ర లో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ విషయమని రైతే దేశానికి వెన్నెముక అని ఆలాంటి రైతు అప్పుల ఊబిలోకి వేళ్ళకుండా తెలంగాణా ఏర్పాటు చేసినపటి నుండి రైతు రుణమాఫీ చేసిన ఏకైక ప్రభుత్యం కాంగ్రెస్ ప్రభుత్వమని సోనియాగాంధీ రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ లో రైతు రుణమాఫీ చేస్తున్నామని మొదటి విడతలో లక్ష లోపు చేస్తున్నామని ఆగస్టు లోపు మొత్తం 2 లక్షల రైతు రుణమాఫీ చేసి తీరుతామని అన్నారు ముఖ్యమంత్రి రైతు రుణమాఫీ సంబర్భంగ నాగర్ కర్నూల్ కు చెందిన మహిళా రైతు రాములమ్మ తో మాట్లాడారు అమ్మ ఎలా ఉందమ్మా నేకు ఎంత భూమి ఉందని అడిగారు నాకు 2 ఎకరాలు ఉందని బ్యాంక్ లో 72 వేల రుణం తీస్కున్న అని అవి మొత్తం మాఫీ అవుతున్నందుకు చాలా సంతోషంగా ఉందని సోనియమ్మ కు రాహుల్ గాంధీ కి ముఖ్యమంత్రి కి కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు ముఖ్యమంత్రి బ్యాంక్ లకు రైతు రుణమాఫీ నిధులను వేరే అప్పుల కింద జమ చేసుకొవ్వదని చూచించారు ఉప ముఖ్యమం త్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో లక్ష లోపు రైతు రుణమాఫీ లో 31వేల కోట్లు రూపాయల నిధులు నేరుగా రైతుల ఖాతాలోకి విడుదల చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ ఒకటే బ్యాంక్ అకౌంట్ నుండి బ్యాంక్ కు కడుతుందని చాలా సంతోషంగా ఉందన్నారు కాంగ్రెస్ ప్రభుత్యం ఇచ్చిన మాట మీద నిలబడే నిబద్దత గల ప్రభుత్వమని అన్నారు ఈ కార్యక్రమం లో గంగారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు మాజీ ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు వైస్ ఎంపీపీ మూడిగ వీరభద్ర పోతాయా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రైతులు వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు



## చొప్పదండి కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

చొప్పదండి (జనసముద్రం న్యూస్)తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఊరట కలిగించేలా గతం లో ఇచ్చిన హామీ మేరకు నేడు సాయంత్రం 4 గం.లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష రూపాయల వరకు ఉన్న వ్యవసాయ ఋణాలను చెల్లించడానికి, రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేసే కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా మండల కాంగ్రెస్ నేతలు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు. అనంతరం టపాకాయలు కాల్చి స్వీట్ల పంపిణి చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరు గ్యారంటీలను ఒక్కొకటిగా అమలు చేయడంతో పాటు ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రైతు ఋణమాఫీ ప్రక్రియను మాట ఇచ్చిన కన్నా ముందే లక్షలోపు వ్యవసాయ ఋణాలను మాఫీ ప్రక్రియ అమలు చేయడం చూస్తుంటే రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని చూపిస్తుందన్నారు. అతీ త్వరలోనే మిగిలిన రైతుల ఖాతాల్లో కూడా డబ్బులు జమ అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ శ్రేణులు, రైతులు పాల్గొన్నారు.



## కామేపల్లి సహకార సంఘం చైర్మన్ గా పుచ్చకాయల వీరభద్రం

కామేపల్లి జనసముద్రం జులై 18:

కామేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పిఎసిఎస్) చైర్మన్ గా పుచ్చకాయల వీరభద్రం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం సొసైటీ కార్యాలయం లో ఎన్నికల అధికారి సందీప్ కుమార్ చైర్మన్ ఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ సొసైటీ లో ఉన్న డైరెక్టర్ లలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పుచ్చకాయల వీరభద్రం ఒక్కరే చైర్మన్ పదవికి నామినేషన్ దాఖలు చేశారు. సమయం అయిపోయే వరకు ఏ ఒక్కరు కూడా నామినేషన్ దాఖలు చేయకపోవడంతో వీరభద్రం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి సందీప్ కుమార్ ప్రకటించారు. అనంతరం చైర్మన్ గా ఎన్నికైన వీరభద్రం మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండి వారికి సేవ చేసే అవకాశం కలిగినందుకు ఆనందంగా ఉందన్నారు. రైతులకు సకాలంలో ఎరువులు విత్తనాలు అందుబాటులో ఉంచుతానని పంట రుణాలు సకాలంలో ఇవ్వడానికి ప్రయత్నిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టి పి సి సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏపూరి మహేందర్ కుమార్, పత్తే మహ్మద్ లు చైర్మన్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ నాగయ్య, ఎంపీటీసి సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దమ్మాలపాటి సత్యనారాయణ, మద్దినేని నరసింహారావు, బానోత్ నరసింహ నాయక్, దేవండ్ల రామకృష్ణ, చల్లా మల్లయ్య, బావ్ సింగ్, జక్కంపూడి వెంకటేశ్వర్లు, దొడ్ల వేణు, శీలం పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కత్తి నాగస్వామి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు

చిన్నంబావి మండలం కోప్పునూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కత్తి నాగస్వామి నేడు ఉదయం గుండెపోటుతో మరణించినారు.కత్తి నాగస్వామి గారు మరణించిన విషయం జంగ బిచుపల్లి యాదవ్ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావుకు తెలియజేస్తే జూపల్లి కోప్పునూర్ గ్రామానికి వచ్చి నాగస్వామి గారి మృతదేహాని పూలమాలతో నివాళులు అర్పించి వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కుటుంబ సభ్యుల మనోధైర్యం చెప్పికత్తి నాగస్వామి కుటుంబానికి అండగా ఉంటానని వారికి ఇల్లు లేదన్నారని భార్యకు ఇల్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించిన మంత్రివర్యులు జూపల్లి దహనసంస్కరాల కోసం 10000/-(పదివేల రూపాయలు) ఇచ్చిన మంత్రివర్యులు జూపల్లి గారితో పాటు పెబ్బేటి రామచంద్రారెడ్డి కొత్త కళ్యాణ్ రావు, మండలఅధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్,జంగ బిచుపల్లి యాదవ్,వడ్డెమాన్ బిచ్చన్న, తగరం కల్లు శ్రీను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నివాళులర్పించారు.



## అగ్ని ప్రమాద బాధితులకు సబ్బని వెంకట్ ఔదార్యం

జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్:గురువారం రోజున ప్రముఖ సామాజికవేత్త హుజురాబాద్ మండలం సిర్సపల్లి గ్రామ వాస్తవ్యులు అయినటువంటి శ్రీ సబ్బని వెంకట్ హుజురాబాద్ పట్టణ నడిబొడ్డున అంబేద్కర్ చౌరస్తాలో గల పాపారావు బొంద వద్ద అగ్ని ప్రమాదానికి గురైన చిరు వ్యాపారుల సముదాయాన్ని పరిశీలించి తక్షణసాయంగా వారికి 31 మందికి ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ సందర్భంగా సబ్బని వెంకట్ గారు మాట్లాడుతూ ఇలాంటి సంఘటనలు చిరు వ్యాపారులు నష్టపోయిన విధానాన్ని చూసి తాను చలించి పోయానని నా వంతు సాయంగా 31 మందికి ఒక్కొక్కరికి 5000 రూపాయలు చొప్పున తక్షణ సహాయంగా అందజేయడం జరిగింది. ఇకముందు వారికి ఎలాంటి సమస్యలు ఉన్న వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే విధంగా ప్రభుత్వ పెద్దలతో మాట్లాడుతానని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో సబ్బని వెంకట్ గారితో పాటు టీ ఆర్ పి ఎస్ జిల్లా కోకన్వీనర్ చిలక మారి శ్రీనివాస్, హుజురాబాద్ మండలం పద్మశాలి సంఘం అధ్యక్షులు సంగెం సత్యనారాయణ ,మరియు స్థానిక కౌన్సిలర్లు కేసిరెడ్డి లావణ్య ,కొండ్ర నరేష్ ,రజక సంఘం నాయకులు కొలిపాక శంకర్ ,మరియు వివిధ గ్రామాల నుండి విచ్చేసిన సబ్బని వెంకట్ అభిమానులు పాల్గొన్నారు



## పరివాహక ప్రాంత రైతులను ఆదుకోవాలి

జన్నారం మండల విలేకరి జన సముద్రం న్యూస్ జులై 18 జన్నారం మండలంలోని పలు గ్రామాల శివారులో ఉన్న గోదావరి పరివాహక ప్రాంత రైతులను ఆదుకోవాలని ఆ రైతులు కోరారు.జన్నారం మండలంలోని కలమడుగు, ధర్మారం ,బాదంపల్లి, చింతగూడ, తిమ్మాపూర్, రాంపూర్ గ్రామాలు గోదావరి నది పరివాహక ప్రాంతంలో ఉన్నాయి .భారీ వర్షాలు పడినప్పుడు గోదావరి నదికి వరద వచ్చి పరివాహక ప్రాంతంలో ఉన్న పొలాల్లో వేసిన పంటలకు నష్టం జరుగుతుందని వారు వాపోయారు .అలాగే వరదతో వరదతో భూమి కూడా కోతకు గురి కావడంతో ఆ భూమి వ్యవసాయానికి పనిచేయడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం స్పందించి తమకు నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని పరివాహక గ్రామాల రైతులు కోరారు.



## కులమతాలకు అతీతమై పండగ మొహరం

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కామన్ పల్లి గ్రామంలో ఎమ్మెల్యే బొజ్జు పీర్ల పండుగలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన పేర్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అలాగే నిర్వాహకులు కూడా ఎమ్మెల్యేను శాలువాతో కప్పి ఘనంగా సన్మానించారు. తధానంతరం ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతమైన పండగ మొహరం అని ఎమ్మెల్యే బొచ్చు అన్నారు అన్ని మతాలను ప్రభుత్వం గౌరవ వస్తుంది అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ నాయకులు పీరీల నిర్వాహకులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

## నూతన విద్యార్థులకు విప్లవ స్వాగతం

**తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ సమావేశాలలో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి.**

**పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయంబర్మెంట్ తక్షణమే విడుదల చేయాలి.**

**పి.డి.ఎస్.యు జిల్లా అధ్యక్షులుపుల్లూరి సింహాద్రి**



జనసముద్రం ప్రతినిధి మునగాల విద్యారంగ సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తూ విద్యార్థుల హక్కుల కోసం ఉద్యమించే ఏకైక విద్యార్థి సంఘం పి. డి. ఎస్. యు నే అని జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి అన్నారు. మునగాల మండలం కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్లో నూతన విద్యార్థులకు విప్లవ స్వాగతం పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు పుల్లూరి సింహాద్రి మాట్లాడుతూ నూతనంగా పాఠశాల, కళాశాలకు వస్తున్న విద్యార్థులకు స్వాగతం చెబుతూ విద్యారంగ సమస్యలపై నిరంతరం ఉద్యమిస్తూ విద్యార్థులు హక్కుల కోసం పోరాడుతున్నటువంటి విద్యార్థి సంఘం పి డి ఎస్ యు అని అన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని వారన్నారు. గత సంవత్సరంలో ఇవ్వాల్సిన పెండింగ్ స్కాలర్ షిప్ లు నేటి వరకు విడుదల చేయకపోవడం మూలంగా విద్యార్థులు అనేక ఇబ్బందులు గురవుతున్నారని వారు అన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ లను విడుదల చేయాలని, హాస్టల్, కాలేజీ, స్కూల్లో ఉన్న సమస్యలు వెంటనే పరిష్కరించాలని, SC,ST,BC ,మైనారిటీ గురుకుల సౌకర్యాలు కల్పించి. ధరలకు అనుకూలంగా మెస్ ఛార్జీలు పెంచి.సొంత భవనలు నిర్మించాలి. ప్రతి మండలం లో గురుకులాలు, మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేయాలి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల మెస్ ఛార్జీలు పెంచి. స్కావెంజర్లను నియమించాలి.విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో 25%శాతం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ దశల వారీగా ఆందోళన నిర్వహిస్తామని అని వారు డిమాండ్ చేశారు. విద్యారంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించకపోతే ఉద్యమాలను ఉద్రుతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో లి పి.డి.ఎస్.యు నాయకులు సంధ్య,శైలజ, వెన్నెల, మానస, పవన్,వినయ్, మహేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.

## తుంగతుర్తి లో భారతీయ జనతా పార్టీ నియోజకవర్గస్థాయి సమావేశం

**ముఖ్యఅతిథి సంకినేని వెంకటేశ్వరరావు రాష్ట్ర ఉపాధ్యక్షులు**

తుంగతుర్తి ప్రతినిధి జూలై 18 జన సముద్రం న్యూస్సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోఈరోజు భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి ఆధ్వర్యంలో తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలోని పెన్షనర్ల భవనంలో నిర్వహించడం జరిగింది లిఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు హాజరై మాట్లాడుతూ. మోసపూరితపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు హామీలు అమలు చేయడం లేదు.. వర్షాకాలం మొదలైన రైతులకు పెట్టుబడి సాయం కొరకు ఇప్పటివరకు రైతుబంధు అందించలేదు... ఎన్నికలకు ముందు ప్రతి ఒక్కరికి రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు రేషన్ కార్డును కుటుంబంగా పరిగణించి రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించడం రైతులను మోసం చేయడమే... పాసుబుక్ ఆధారంగా రెండు లక్షల లోపు రుణాలు తీసుకున్న ప్రతి ఒక్కరికి రుణమాఫీ తక్షణమే అమలు చేయాలి... కెసిఆర్ రేషన్ కార్డులు ఇవ్వలేదనే ప్రజలు కాంగ్రెస్ పార్టీ కి అవకాశం ఇచ్చారు... కానీ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు రేషన్ కార్డులు ఇవ్వకుండా సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు నిబంధన పెట్టడం ఎంతవరకు సమంజసం ??.. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తానని ఇప్పటివరకు ఎందుకు ప్రకటించలేదు.. కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనలో ఇప్పటివరకు గ్రామపంచాయతీలకు నిధులు మంజూరు చేసిన పాపాన పోలేదు... రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వక



పోవడంతో ప్రజలు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆయుష్మాన్ భారత్, ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకాలను పొందలేకపోతున్నరు.. ఆరు గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ హామీలు అమలు చేసే వరకు ప్రజల పక్షాన భారతీయ జనతా పార్టీ పోరాడుతుంది... రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాల్లో విజయం సాధించడానికి కార్యకర్తలు అందరూ కృషి చేయాలి... అని కోరారు ఈ కార్యక్రమంలో... జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి రాష్ట్ర అధికార ప్రతినిధి పోరెడ్డి కిషోర్ రెడ్డి కడియం రామచంద్రయ్య శ్రీలత రెడ్డి రాజు జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబు సలిగంటి వీరేంద్ర అసెంబ్లీ కన్వీనర్ కాపా రవి కర్నాటి కిషన్ తదితరులు పాల్గొన్నారు



## రైతు భరోసా ఎగ్గొట్టి రుణమాఫీ సంబరాలా!

**బిజెపి మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం సూటి ప్రశ్న**

జన సముద్రం న్యూస్ కోహెడ జూలై 18: (కోహెడ ప్రసాదరావు)రైతు భరోసా ఈ ఫసలుకు వచ్చేదుందా? లేక రుణమాఫీ తో రైతు భరోసాఎగవేతనేనా అన్న విషయాలను ప్రభుత్వం స్పష్టం చేయాలని బిజెపి కోహెడ మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం డిమాండ్ చేశారు.ఖమ్మం వేంకటేశం గురువారం మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం మొదటిదప రుణమాఫీ లక్షలోపు చేసే జాబితాలో అందరికి కాకుండా కొందరి రైతులకు ఇచ్చినట్లు తెలుస్తోందని ఆయన అన్నారు.ఈరోజున లక్షలోపు రుణమాఫీ కానీ రైతులకు ఎందుకు రుణమాఫీ వర్తింపు కాలేదో స్పష్టం చేయాలని వారికి రుణమాఫీ అవుతుందా, కాదా అన్న విషయాలను స్పష్టంగా తెలియజేయాలని అలాగే ప్రతి పంటసాగుకు ముందుగా పెట్టుబడి సాయంగా రైతు భరోసా డబ్బులు రైతు ఖాతాలో జమ చేయాలని కోరారు. రుణమాఫీ ఇస్తున్నామనే సాకుతో ఈ ఫసలుకు రైతు భరోసా ఇస్తారా ఇవ్వరా కూడా ప్రభుత్వం రైతులకు స్పష్టం చేయాలని కోరారు. ఈయనతోపాటుగా పార్టీకి చెందిన రామంచ రామచంద్రారెడ్డి, మేకల రజనీకాంత్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## కులమతాలకు అతీతమైన పండగ మొహరం.



జన్నారం విలేకరి జనసముద్రం న్యూస్ జులై 18మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కామన్ పల్లి గ్రామంలో ఎమ్మెల్యే బొజ్జు పీర్ల పండుగలో పాల్గొన్నారు .అలాగే అలాగే వీరిల నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాతో కప్పి ఘనంగా సన్మానిం చారు. తధానంతరం ఆయన మాట్లాడుతూ కులమతాలకు అతీతమైన పండగ మొహరమని ఎమ్మెల్యే బొజ్జు అన్నారు .అన్ని మతాలను ప్రభుత్వం గౌరవిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ నాయకులు పీరీల నిర్వాహకులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు



## ముదిరాజ్ కులస్తులను బిసి ఏ జాబితాలో కలపాలి

**తహసిల్దార్ కు వినతి పత్రం అందజేత**

కామేపల్లి జనసముద్రం జులై 18: అనాది కాలం నుండి వెనకబడి ఉన్న ముదిరాజ్ కులస్తులను బిసి డి నుండి బిసి ఏ గా మార్చాలని కోరుతూ గురువారం తహసిల్దార్ సుధాకర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రావుల హనుమంతరావు గాదె రాంబాబు నార్ల శేషయ్య మాట్లాడుతూ గత పాలక ప్రభుత్వాలు తమ సమస్యలను పరిష్కరించాలని ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకున్న పాపాన పోలేదని అన్నారు. ఇప్పటికైనా ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తమ సమస్యలను బిసి కమిషన్ ద్వారా పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య పారిశ్రామిక చీఫ్ ప్రమోటర్ మామిడి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు నార్ల మన్సూర్, రామనాథం, మండల నాయకులు గంట కోటయ్య, గంట శ్రీను, కొమ్ము నాగేశ్వరరావు, కోలా వెంకటేశ్వర్లు, సాంబ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి

**-PDSU జిల్లా అధ్యక్షులు ప్రభంజనం**

ఖానాపూర్ నియోజకవర్గం (జన సముద్రం న్యూస్) జూలై 18

ప్రైవేట్ విద్యా సంస్థల్లో ఫీజుల దోపిడీని అరకట్టాలని పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు ప్రభంజనం డిమాండ్ చేశారు గురువారం జరిగిన స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రైవేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు నోట్ బుక్స్ ,స్కూల్ యూనిఫామ్ ,టెస్ట్ బుక్స్ వగైరా వగైరా పేరిట భారీగా డబ్బులు దండుకుంటున్నారన్నారు అప్పులు చేసి తల్లిదండ్రులు పిల్లల్ని ప్రైవేట్ పాఠశాలల్లో చదివిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం నిరుపేద విద్యార్థులకు 25% సీట్లు కేటాయించాలన్నారు. ఏ తరగతి గదికి ఎంత ఫీజ్ తీసుకుంటున్నరో నోటీస్ బోర్డ్ లో పెట్టాలని సూచించారు.ఫీజుల దోపిడిని అరికట్టలేని పక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో నాయకులు వినయ్, అరుణ్ ,సోహెల్, యోగేష్ తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షం తెలంగాణ సీఎంకు పాలాభిషేకం

జనసముద్రం పెబ్బేరు న్యూస్ జులై 19. పెబ్బేర్ పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కేంద్రంలో సుభాష్ చౌరస్తానందు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్ గారు ఆధ్వర్యంలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి ప్రభుత్వం అని ఎన్నికల హామీలలో భాగంగా ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీని గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి లక్షలోపు ఉన్న రైతులకు నేరుగా తమ అకౌంట్లో జమ చేయడం జరుగుతుందని,లక్ష యాభై వేల రూపాయల వరకు ఈ నెల చివరి వరకు చేసి వచ్చే నెల మొదటి వారానికి రెండు లక్షల రుణమాఫీని పూర్తి చేస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి గారు పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,టౌన్ అధ్యక్షులు కరపాకుల వెంకట్ రాములు యాదవ్,సింగిల్ విండో చైర్మన్ గౌని కోదండరామిరెడ్డి,తోమాలపల్లి కృపాకర్ రెడ్డి,రాంపురం సహదేవుడు,మాజీ సభ్యులు మన్యం,వెంకటరత్నం నాయుడు,అయ్యవారిపల్లి ఆశాన్న నాయుడు ,బునాది పురం నరేందర్, బునాదిపురం విజయ్ గౌడ్, రాజశేఖర్ గౌడ్,పబ్బా విజయ వర్ధన్ గౌడ్,బాల్ రెడ్డి,కొత్తూరు శ్రీనివాస్ రెడ్డి, రామన్ గౌడ్,రణధీర్ రెడ్డి, గోవింద్,కోళ్లభారత్ కుమార్, రాజ గౌడ్,శ్రీను,గంధం అంజి,నరేష్,మిద్దె శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఇళ్ల పట్టాల్లో వైసీపీ నేతలు ప్రజాధనాన్ని కొల్లగొట్టారు

## మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి



జనసముద్రంన్యూస్, జులై 18, పల్నాడు జిల్లా, మాచర్ల, వెల్దుర్తి.ఇళ్ల పట్టాలు పేరు తో వైసిపి నేతలు ప్రజాధనాన్ని కొల్లగొట్టారని , వారి దగ్గర నుంచి ప్రతి రూపాయి వసూలు చేసి ప్రజా ఖజానాకు జమ కడతామని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి అన్నారు. గురువారం వెల్దుర్తి మండల కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. తక్కువ ధరకు రైతులు వద్ద నుండి భూములు కొనుగోలు చేసి ప్రభుత్వానికి ఎక్కువ ధరకు భూములు అమ్మిన విషయాన్ని శ్వేత పత్రం ద్వారా ఆధారాలతో సహా వెల్లడించడం జరిగిందని అన్నారు. ఐదేళ్ల వైసిపి పాలనలో 1.75 లక్షల ఎకరాల భూ ఆక్రమణలు జరిగాయని వాటి విలువ సుమారు రూ.35,576 కోట్ల పై మాటేనని అన్నారు. ఇళ్ల పట్టాల పేరుతో 10,000 ఎకరాలు, ఇసుక దందాలో రూ.9,750 కోట్లు దోచుకున్నారని విమర్శించారు. వైసీపీ ప్రభుత్వం తీసుకువచ్చిన అత్యంత ప్రమాదకరమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ జీవో 512 రద్దు చేయడం జరిగిందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ పేరుతో వైసిపి నేతలు పాల్పడ్డారని అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ఆఫీసర్ గా ప్రైవేటు వ్యక్తిని నియమించి పేద వర్గాల భూములను దోచుకునేందుకు వైసిపి పన్నాగం పన్నిందని విమర్శించారు. గుజరాత్ లో ఉన్న ల్యాండ్ గ్రాబింగ్ చట్టాన్ని మన రాష్ట్రంలో కూడా తెస్తామన్నారు. విశాఖలో రామానాయుడు స్టూడియో తో పాటు వృద్ధాశ్రమానికి ఇచ్చిన హయగ్రీవ భూములు, తిరుపతి రేణిగుంట లోని మఠం భూములను, దస్పల్లా భూములను, పుంగనూరులో 982 ఎకరాలను దోచుకున్నారని ఆరోపించారు. ఋషికొండలో రూ.500 కోట్ల ప్రజాధనంతో ప్యాలెస్ కట్టి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన ఘనత వైసిపి కే దక్కుతుందన్నారు. భూ హక్కు పత్రం పేరుతో రూ.13 కోట్లు తన ప్రచారం కోసం ఖర్చు చేశారని విమర్శించారు. వైసిపి జిల్లా కార్యాలయాల కోసం నామమాత్రం రుసుముతో 33 ఏళ్ల లీజు పేరుతో రూ.300 కోట్ల విలువైన భూములు కేటాయించుకున్నారని అన్నారు. కొండలను సైతం వైసీపీ ప్రభుత్వం అనకొండ లాగా మింగేసి బోడి గుండులు చేశారని అన్నారు. వైసిపి ఎమ్మెల్యేలు భూగర్భ వనరులను తవ్వేశారని ఇసుకాసురుల అవతారమెత్తి ఇసుకను మింగేశారని ఆరోపించారు. ఉచిత ఇసుక విధానాన్ని జగన్ ప్రభుత్వం రద్దు చేసి భవన నిర్మాణ రంగాన్ని నిర్వీర్యం చేసిందని అన్నారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ నిధిని సైతం వైసీపీ నేతలు వదిలిపెట్టలేదన్నారు. గృహ నిర్మాణ శాఖకు సరఫరా పేరుతో 98 లక్షల టన్నుల ఇసుక ను మింగేశారని మింగేసిన ఇసుకతో రాష్ట్రంలో సుమారు 10 లక్షలకు పైగా ఇల్లు నిర్మించుకోవచ్చు అన్నారు.



# తల్లి, కూతురు పుట్టినరోజు సందర్భంగా గొప్ప అన్న సంతర్పణ

రైల్వే కోడూర్ జనసముద్రం న్యూస్ జూలై 18.

ఆంధ్రప్రదేశ్, అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు నియోజకవర్గం, చిట్వేల్ మండలం, చిల్లావాండ్ల గ్రామ వాస్తవ్యులు నేడు 18/7/2024 వ తేదీ గంజి లక్ష్మీనరసమ్మ, గంజి ప్రతిమ పుట్టినరోజు వేడుకలు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్విత నిత్య అన్నదాన ఆశ్రమం నందు కీర్తిశేషులు కాకులూరు సుబ్బరాయుడు వారి కుమారుడు కాకులూరు రాజా, మనవడు కాకులూరు వినోద్ లు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు గొప్ప అన్నదానం జరిపించారు.జీవనజ్యోతి ఆనంద నిలయం నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ గంజి లక్ష్మీనరసమ్మ, గంజి ప్రతిమకు పుట్టినరోజు శుభాకాంక్షలుతెలియజేశారు.కాకులూరు సుబ్బరాయుడు కుటుంబమునకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇలాగే ఎవరైనా పుట్టినరోజు పెళ్లిరోజు ఎటువంటి శుభకార్యాలైన మరియు మరి ఇతర కార్యములైన జరిపించదలచినచో ఒక వారం ముందుగా క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదిం చవల సినదిగా కోరుచున్నాము. 8501005384



# బలభద్రపురం హైస్కూల్ లో స్టూడెంట్స్ కి కిట్స్ పంపిణి

జనసముద్రం న్యూస్:బిక్కవోలు,జులై:18 తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలుమండలం బలభద్రపురం గ్రామం లో శ్రీ సబ్బేళ్ల బులెయ్య రెడ్డిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గ్రామ ఎన్డీయే నాయకులుచే పాఠశాల విద్యార్థులకు కిట్స్ పంపిణి చేసారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా విచ్చేసిన గ్రామ ఎన్డీయే నాయకులు మాజీ ఎంపీటీసీ నల్లమిల్లి సుబ్బారెడ్డి హాజరు అయ్యారు. విద్యార్థుల తల్లి తండ్రులు గ్రామ నాయకులు తో కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమనకు హైస్కూల్ వ్యవస్థాపకులు సబ్బేళ్ల పురుషోత్తమరెడ్డి అధ్యక్షత వహించారు. స్కూల్ ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు ఎమ్ ఎస్ ఎస్ లీలా వ్యాఖ్యత గా వ్యవహరించికార్యక్రమం చక్కగా నడిపి అతిధిలు ను ఆహ్వానించారు. అనంతరం ముఖ్య అతిధి గా విచ్చేసిన గ్రామ ఎన్డీయే నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు నల్లమిల్లి సుబ్బారెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు అందరూ శ్రద్ధగా చదివి ఈ స్కూల్ కీ మంచి పేరు తీసుకురావాలి అని . అలాగే మన స్కూల్ నుండి ఐ.ఐ.టీ కీ విద్యార్థి ని సెలక్ట్ అవ్వడం చాలా సంతోషం అని ప్రతి ఒక్కరూ క్రమ శిక్షణ కలిగి ఉండాలి అని ప్రభుత్వం ద్వారా మీకు అందించే స్కూల్ కిట్స్,బుక్స్, బాగ్స్ అన్నింటినీ సక్రమంగా ఉపయోగించి బాగా చదువు కోవాలి అని అలాగే స్కూల్ యూనిఫామ్ కూడా ఒక క్రమ పద్ధతి లో మంచి గా ధరించి మీరు నడుచుకొనే ప్రవర్తన ఉపాధ్యాయ లు కు ఇచ్చే గౌరవం ప్రతి విషయంలోనూ మీరు బాధ్యత గా ఉంటే మన పాఠశాల ను మంచి పేరు తీసుకురావాలని పాఠశాల అభివృద్ధి లో తమ వంతు కృషి చేస్తాము అని మన ఊరు కీ రాబోయే కాలంలో మన శాసనసభ్యులు నల్లమిల్లి రామకృషారెడ్డి సహకారం తో కాలేజీ కూడా తీసుకునివచ్చే ప్రయత్నం చేస్తాను అని హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థి విద్యార్థినులు కు బాగ్స్, స్కూల్ యూనిఫారం, బుక్స్, షూ, అందచేశారు. అలాగే మధ్యాహ్నం భోజనం పిల్లలు అందరూ కీ బాగుంటుందా లేదా అనేది ఎవరు భయపడకుండా నచ్చింది లేదా అనేది చెప్పండి అని ఒక వేల సరిగా ఉండడం లేదు అంటే ఆ భోజనం యాజమాన్యం తో మాట్లాడి మంచిగా వచ్చేలా చేస్తాం అని అన్నం ఎవరు కూడా వృధా చెయ్యకుండా తినాలి అని తెలియజేసారు.కిట్స్ పంపిణీ అనంతరం విద్యార్థులు తో పాటు సుబ్బారెడ్డి మరియు ఎన్డీయే నాయకులు భోజనం తిని ఎలా ఉంది అనేది పరిశీలించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. రాఘవులు, ఉపాధ్యాయలు, పాఠశాల అభివృద్ధి ప్రదాత సబ్బేళ్ల పురుషోత్తమరెడ్డి, ఎంపీటీసీ-3 చిన్నం వీర్రాఘవరెడ్డి,గ్రామ సర్పంచ్ బుంగ రామారావు, విద్యా కమిటీ చైర్మన్ వీరబాబు,ఎన్డీయే నాయకులు మల్లిడి సుబ్బారెడ్డి,మల్లిడి కనక ప్రసాద్ రెడ్డి, నల్లమిలి సుబ్బారెడ్డి,(దత్తుడు)తేతలి సుబ్బారెడ్డి, విద్యా కమిటీ మాజీ చైర్మన్ సత్తి వెంకటరెడ్డి,కె. సూరిబాబు జనసేన నాయకులు వీరబాబు పాల్గొన్నారు....

# గుడివాడలో అమృత్ స్కీం ఫ్లేజ్ - 2లో ఏర్పాటుచేసిన పైప్ లైన్లలో త్రాగునీరు అందించేందుకు చర్యలు: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

### ప్రధాన పైప్ లైన్ కు కనెక్షన్ ఇవ్వకుండా ఇంటింటికి కులాయి ఇస్తే ఏం లాభం....గత ప్రభుత్వ పెద్దల బాధ్యతారాహిత్యానికి నేటికీ ప్రజలకు కష్టాలు



జన సముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి. జూలై.18.గుడివాడ పబ్లిక్ హెల్త్, వాటర్ వర్క్స్ అధికారులతో ఏలూరు రోడ్డులోని తన కార్యాలయంలో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అమృత్ ఫేజ్ 2 లో భాగంగా ఏర్పాటు చేసిన ఇంటింటికి కులాయి పనులపై ఎమ్మెల్యే రాము సమీక్షించారు. సమావేశంలో పాల్గొన్న పబ్లిక్ హెల్త్ డి.ఈ పాండురంగ, కాంట్రాక్టు సంస్థ ప్రతినిధులు పనుల వివరాలను ఎమ్మెల్యే రాముకు వివరించారు. ఇంటింటికి కులాయి ఏర్పాటు చేసి ఏళ్ళు గడుస్తున్న.... నేటికీ త్రాగునీరు ఎందుకు సరఫరా చేయలేకపోతున్నారంటూ అధికారులను ఎమ్మెల్యే రాము ప్రశ్నించారు. హెడ్ వాటర్ వర్క్స్ ప్రధాన పైప్ లైన్ కు, అమృత్ పైప్ లైన్ అనుసంధానం చెయ్యకుండా.... ఇంటింటికి కుళాయి కనెక్షన్ ఇవ్వడం వల్ల త్రాగునీరు సరఫరా కానీ ట్యాప్ ల వల్ల ప్రజలకు ఏం ఉపయోగం ఉంటుందని... అధికారుల నిర్లక్ష్యానికి ఎమ్మెల్యే రాము మండిపడ్డారు. మున్సిపల్ వాటర్ వర్క్స్ అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే రాము ఫేజ్ 2లో భాగంగా ఏర్పాటుచేసిన ప్రతి కులాయి ద్వారా తాగునీరు సరఫరా అయ్యేలా.... అమృత్ పైప్ లైన్ ను, హెడ్ వాటర్ వర్క్స్ ప్రధాన పైప్ లైన్ కు అనుసంధానం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ గత ప్రభుత్వ పెద్దల నిర్లక్ష్య ఫలితంగా నేటికీ ప్రజలు అనేక కష్టాలు అనుభవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నీరు సరఫరా కాకుండా కేవలం పైప్ లైన్ కనెక్షన్లను ఇవ్వడం వల్ల అవి ఎవరికి ఉపయోగం లేకుండా పోతున్నాయని ఎమ్మెల్యే రాము మండిపడ్డారు. సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి అమృత్ కులాయిల్లో త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకున్నామని ఆయన పేర్కొన్నారు. అతి త్వరలో మున్సిపల్ పాతపంపుల చెరువు గండి పూడ్చివేత, రివిట్మెంట్ ఆధునీకరణ పనులు జరుగుతాయని ఎమ్మెల్యే రాము వెల్లడించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, మున్సిపల్ వాటర్ వర్క్స్ ప్రభాకర్, అమృత్ ఫేజ్ 2 కాంట్రాక్ట్ సంస్థ ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జిల్లాలో సొంతమంచి నీటి కొళాయి లేని ప్రతి ఇంటికి కలెక్షన్ ఇవ్వండి. జిల్లా కలెక్టర్ వెల్లడి





జన సముద్రంలో ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జూలై 18. ఏలూరు, జులై, 18 : హర్ ఘర్ జల్ పథకం కింద జిల్లాలో స్వంత మంచినీటి కుళాయి లేని ప్రతీ ఇంటికీ కుళాయి కనెక్షన్ అందించాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశపు హాలులో గురువారం జల్ జీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా హర్ ఘర్ జల్, సంపూర్ణ పారిశుధ్య పథకం, త్రాగునీటి సరఫరాలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా హర్ ఘర్ జల్ పథకం కింద జిల్లాలోని స్వంత మంచినీటి కుళాయి లేని ప్రతీ ఇంటికీ కుళాయి కనెక్షన్ అందించాల్సి ఉందన్నారు. జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలోని 4 లక్షల 74 వేల 978 గృహాలకు గాను 4 లక్షల 10 వేల 933 గృహాలకు మంచినీటి కుళాయి కనెక్షన్లు అందించడం జరిగిందని, మిగిలిన గృహాలకు మంచినీటి కుళాయిల కనెక్షన్ పనులు త్వరితగతిన పూర్తిచేసేందుకు పటిష్టమైన కార్యాచరణ ప్రణాళికతో చర్యలు తీసుకోవాలని అర్ డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జల్ జీవన్ మిషన్ కార్యక్రమంలో గ్రామాలలో, పేదల ఇళ్ల కాలనీలలో పైపులైన్లు, తదితర పనులను 604. 45 కోట్లరూపాయలతో 2526 పనులు చేపట్టడం జరిగిందని, ఈ పనులను నిర్దేశించిన సమయంలోగా పూర్తిచేయాలని అర్ డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల రీఛార్జ్, గృహ వ్యర్థ జలాల నిర్వహణపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో డ్రైనేజ్ పైపు లైన్లు లీకేజి కారణంగా త్రాగునీరు కలుషితం కాకుండా చూడాలన్నారు. కలుషిత త్రాగునీటి కారణంగా ఎక్కడైనా డయేరియా కేసులు నమోదైతే సంబంధిత చర్యలు తీసుకుంటానని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు. ఎక్కడైనా డ్రైనేజ్ పైపులైన్లు లీకేజి ఉంటె వాటిని పరిశీలించి వెంటనే మరమత్తులు చేయించాలన్నారు. సంపూర్ణ పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా పేదలకు నిర్మించే వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేయాలన్నారు. సమావేశంలో అర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ సత్యనారాయణ, జిల్లా పరిషత్ సీఈఓ కె. సుబ్బారావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. శర్మిష్ఠ, డీఆర్డీఏ ప్రాజెక్ట్ అధికారి కె. విజయరాజు, డిపిఓ తూతిక శ్రీనివాస విశ్వనాథ్, ట్రాన్స్కో ఎస్ ఈ సాల్మన్ రాజు, డ్వామా పీడీ రాము, జిల్లా విద్యాశాఖాధికారి అబ్రహం, ప్రభృతులు పాల్గొన్నారు

# ఏలూరులో క్రియా శీలక సభ్యత్వం నమోదు కార్యక్రమం ప్రారంభం... రెడ్డి అప్పలనాయుడు




జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్..జులై 18సభ్యత్వం నమోదు చేయించే 57 మంది వాలంటీర్ల జాబితాను విడుదల చేసిన.ఉభయ గోదావరి జిల్లాల అధికార ప్రతినిధి ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ శ్రీ రెడ్డి అప్పల నాయుడు ఏలూరులో క్రియాశీలక సభ్యత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉభయగోదావరి జిల్లాల అధికార ప్రతినిధి ఏలూరు నియోజకవర్గ రెడ్డి అప్పలనాయుడు క్రియా శీలక సభ్యత్వం వాలంటీర్లకు పిలుపునిచ్చారు.. జనసేన పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని ఆయన కోరారు.. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఏలూరు నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్ వ్యవహరించారు.. అనంతరం క్రియాశీలక సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని రెడ్డి అప్పలనాయుడు చేతుల మీదుగా ప్రారంభించారు.. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ నెల 18 నుండి 28 వరకు క్రియాశీలక సభ్యత్వం నమోదు కొనసాగుతుందని వెల్లడించారు.. ఏలూరులో పార్టీ కార్యాలయంలో పార్టీ నాయకులు , కార్యకర్తలు, వీర మహిళలు, వాలంటీర్లతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. ఏలూరు నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసేందుకు ఇదో సువర్ణ అవకాశంగా మలుచుకోవాలని ఆయన సూచించారు.. క్రియాశీలక కార్యకర్తలు ప్రమాదవశాత్తు మరణిస్తే 5 లక్షల రూపాయలు, అంగవైకల్యం బారిన పడితే 50 వేలు పార్టీ అందజేస్తుందని తెలియజేశారు.. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఇందుకోసం నిరంతరం కృషి చేయాలని ఆయన కోరారు.. సభ్యత్వం నమోదు ప్రక్రియలో ప్రతి ఒక్కరు క్రియాశీలకంగా వ్యవహరించడం ద్వారా ఏలూరు నియోజకవర్గంలో పార్టీ బలోపేతం చేసేందుకు కృషి చేయాల్సి ఉంటుందన్నారు.. ఏలూరులో క్రియా శీలక సభ్యత్వం నమోదు చేయించే 57 మంది వాలంటీర్లతో కూడిన ఒక జాబితాను ఆయన విడుదల చేశారు.. ఏలూరు నియోజకవర్గం లో ఎవరైనా నమోదు చేయించుకోవాలనుకునే వారు ఈ వాలంటీర్లను సంప్రదించాలని ఆయన సూచించారు.. పార్టీ సభ్యత్వాలు గతంలో కంటే ఎక్కువ సంఖ్యలో చేయించాలని మార్గదర్శకాలు జనసేన వాలంటీర్ల ద్వారా తెలియజేస్తామన్నారు.. ఈ సభ్యత్వం ద్వారా పార్టీ కోసం అంకిత భావంతో పనిచేస్తున్న నాయకులు, కార్యకర్తలకు అండగా నిలవడమే ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు.. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల కన్వీనర్ రాఘవయ్య చౌదరి మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి ప్రసాద్ .సీనియర్ నాయకులు నారా శేషు రాష్ట్ర చేనేత కార్యదర్శి దోనేపూడి లోవరాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఇళ్ళా శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి కస్తూరి సాయి తేజస్విని, జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ గుప్తా, లీగల్ సెల్ అధ్యక్షులు నిమ్మల జ్యోతి కుమార్, వివిధ హోదాల్లో ఉన్న జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు అభిమానులు పాల్గొన్నారు..

# చట్ట విరుద్ధంగా అగనంపూడివద్ద ఉన్న టోల్ గేట్‌ను శాశ్వతంగా తొలగించుటకు, ఎన్‌హెచ్ఎఐ నూతన టెండరు రద్దుకు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతూ



జనసముద్రం న్యూస్,అగనంపూడి,విశాఖపట్నం,జూలై18, గ్రేటర్ విశాఖనగరపాలక సంస్థపరిధిలో అగనంపూడివద్ద 1998 సం?నుండి టోల్ గేట్‌ఫీజ్ వసూలు చేస్తున్నారు. ఇది చట్టవ్యతిరేకం. 2005 సం? నుండి అగనంపూడి ప్రాంతం జివిఎంసిలో విలీనమయ్యింది. కాని నిబంధనలకు విరుద్ధంగా టోల్ ఫీజు వసూలు చేస్తున్నారు. ఈ టోల్ గేట్‌ని తొలగించాలని విశాఖ ప్రజలు అనేక సంవత్సరాలనుండి పోరాటం చేస్తున్నారు. కనుక తక్షణం అక్రమంగా నడుపుతున్న ఈ టోల్ గేట్‌ను శాశ్వతంగా తొలగింపుకు చర్యలు తీసుకోవాలి. జాతీయర హదారి నిర్మాణంలో భాగంగా మద్దిలపాలెం నుండి అనకాపల్లి (కోల్‌కత్తా చెన్నై రహదారి 741కి?మీ వద్ద) మధ్య 40వ కిలోమీటర్ వద్ద 1997లో టోల్ గేట్ ఏర్పాటుచేసారు.1998 నుండి టోల్ ఫీజు వసూలుచేస్తున్నారు.2005లో అగనంపూడి ప్రాంతాన్ని, 2012లో అనకాపల్లి మున్సిపాలిటీని జివిఎంసిలో విలీనం చేసారు. టోల్‌ప్లాజా ఫీజు రూల్స్ ప్రకారం మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో టోల్ గేట్‌లు ఏర్పాటుచేయకూడదు. దీని ప్రకారం జివిఎంసి పరిధిదాటి 10కిలోమీటర్ల దూరం తరువాతే టోల్‌గేట్‌ను ఏర్పాటు చేసుకోవాలి. ఈ నిబంధనలను ధిక్కరించి 2005 నుండి టోల్‌గేట్ కొనసాగుతున్నది.2019లో టోల్ గేట్‌ను తొలగించాలని హైకోర్టు ఆదేశించింది. దీనిపై ఎన్‌హెచ్ఎఐ సుప్రీంకోర్టుకు వేళ్లి స్టే ఆర్డర్ పొందింది.కొత్తగా నిర్మించిన ఎన్‌హెచ్ 6 ల్కెన్ల రోడ్డు మీద మర్రిపాలెం వద్ద ఒకటి, దుక్కవానిపాలెం వద్ద మరొక టోల్‌గేట్ నిర్మించిన అనంతరం అగనంపూడి వద్ద ఉన్న టోల్‌గేట్ తొలగిస్తామని సుప్రీంకోర్టు లో అఫిడవిట్ ఇచ్చి స్టే ఆర్డర్ పొందింది. మర్రిపాలెం, దుక్కవానిపాలెం వద్ద గత మూడేళ్ల నుండి టోల్‌గేట్ ఫీజులు వసూళ్లు చేస్తున్నారు. కాని అగనంపూడి టోల్‌గేట్ తొలగించకుండా అక్రమంగా టోల్ ఫీజు వసూళ్లు చేస్తున్నారు. వాస్తవంగా ఈ 40 కిలోమీటర్ల జాతీయ రహదారి నిర్మాణానికి ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంకు నుండి తీసుకున్న ఋణములో ఖర్చుపెట్టినది కేవలం 63.54 కోట్లు మాత్రమే. 1998నుండి 2001 వరకు 15.32 కోట్లు, 2001 నుండి 2012 వరకు 100.20 కోట్లు 2013 నుండి 2018 వరకు 119.6 కోట్లు టోల్‌గేట్ ఫీజుద్వారా వసూళ్లు చేసారు. అంటే సూమారు 2018వరకు 235.12 కోట్లు టోల్ ఫీజు వసూలు చేసారు. ప్రస్తుతం రోజుకి సుమారు 25లక్షలు టోల్ ఫీజు వసూలౌతున్నది. 2019 నుండి నేటివరకు సుమారు 400కోట్లు టోల్ ఫీజు వసూలు చేసారు. రోడ్డు నిర్మాణం కోసం రూ.63.54కోట్లు ఖర్చుపెడితే ప్రభుత్వం తిరిగి టోల్‌గేట్ ఫీజ్ ద్వారా రూ. 869.44కోట్లు ఆదాయం పొందింది. ప్రజలనుండి అక్రమంగా ఇంత నిలువ దోపిడీ జరుగుతుంటే ఎటువంటి చర్యలు తీసుకోకపోవటం సరైందికాదు. నిబంధనలు ప్రకారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో టోల్‌గేట్లు ఉండకూడదు. 26%-5-% 2022న మహా విశాఖ నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశం అగనంపూడి టోల్‌గేట్‌ను వెంటనే తొలగించాలని 330/2022 తీర్మానాన్ని ఏకగ్రీవంగా ఆమోదించింది.అయినప్పటికీ సరే ఇప్పటికీ టోల్‌గేట్ ఫీజు వసూళ్లు కొనసాగుతున్నాయి. ఇటీవల సార్వత్రిక ఎన్నికలు తరువాత కొద్ది రోజులు టోల్‌ఫీజు వసూళ్లు ఆగడంతో టోల్‌ఫీజు వసూళ్లు పూర్తిగా ఆగినట్లు ప్రజలు ఆనందపడ్డారు. తాజాగా నేషనల్ హైవే అధారిటీ ఆఫ్ ఇండియా వారు ఈ టోల్‌గేట్ కొనసాగింపుకు 10.7.2024న టెండర్లను ఆహ్వానించారు.ఇది చట్టవిరుద్ధం.ప్రజలు ఆందోళన చెందుతున్నారు.రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని టెండర్‌ను వెంటనే రద్దు చేయాలి. కనుక దయచేసి తమరు జోక్యం చేసుకొని చట్టవ్యతిరేకంగా ఉన్న అగనంపూడి టోల్‌గేట్‌ను శాశ్వతంగా తొలగించుటకు,ఎన్‌హెచ్ఎఐ జారీ చేసిన టెండర్ రద్దుకు చర్యలు చేపట్టాలని సిపిఎం పార్టీ విశాఖ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేస్తున్నది.

## వన మహోత్సవం లో వనితలకు పర్యావరణ పరిరక్షణ , మహిళ అభివృద్ధిపై అవగాహన

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు ,జెండర్ స్పెషలిస్ట్ స్వప్న

జనసముద్రం : జూలై 18 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ ) పెద్దపల్లి జిల్లాలోని రాఘవాపూర్ లో ఏర్పాటు చేసిన వన మహోత్సవం కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మహిళా సాదధికరిత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో బాగంగా జెండర్ స్పెషలిస్ట్ స్వప్నా, మాట్లాడుతూ ,రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వన మహోత్సవం కార్యక్రమంలో మనందరం కలిసి పాల్గొని,చెట్లను పెంచేమంచి కార్యక్రమంలో బాగాస్వామ్యులు కావాలని,

**ఒక మొక్కని పెంచి పెద్ద చేస్తే అది మనకు బ్రతుకునిస్తుంది**

అలాగే ఒక ఆడపిల్లలను పెంచి చదివిస్తే ..... ఆ ఆడపిల్ల మన కుటుంబంలో వెలుగునిస్తుంది అని ఒక విద్యా వంతురాలు అయిన మహిళా కుటుంబంలో ఉంటే ఆ కుటుంబం మొత్తం అబివృద్దీ చెందుతుంది అని చెప్పారు. ఆడపిల్లల సంఖ్య రోజు రోజుకి తగ్గిపోతుందని,ఆడపిల్లల శాతాన్ని పెంచడానికి కేంద్ర ప్రభుత్వం, బేటీ బచావో బేటీ పడవో పతకం ఏర్పాటు చేసారని చెప్పు ఆడపిల్లల పట్ల చిన్న చూపు చూడ కూడదని, ఆడపిల్లల మీద జరుగుతున్న లైంగిక దాడులను ఉద్దేశించి మాట్లాడుతూ,చిన్నపిల్లల కోసం



ప్రత్యేకంగా పోక్సో చట్టం ఉన్నదని, అలాగే మహిళలా కోసం పోశ్ చట్టాలు ఉన్నాయని వీటన్నిటి మీద ప్రతి ఒక్క మహిళకు అవగాహన ఉండలని వివరించారు అలాగే అత్యవసర సమయలలో హెల్ప్ లైన్ నంబర్లు 181,100,112,1098,104 వినియోగించు కోవలని వివరించారు.


ఈ కార్యకారమంలో మండల సాంకేతిక సహాయకులు వెంకటేశ్ ,

పీల్డ్ అసిస్టెంట్ సంపత్, మహిళలు, ఇ జి ఎస్ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించిన నాయకులు, రైతులు







యాదాద్రి భువనగిరి జిల్లా

జులై. 18,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం రాయరావుపేట్ గ్రామ రైతు వేదిక వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు నేస్తంలో భాగంగా రైతు రుణమాఫీ ప్రతి కుటుంబానికి రెండు లక్షల వరకు రైతు రుణమాఫీలో భాగంగా మొదటి విడతగా లక్ష రూపాయల లోపు రుణమాఫీ విడుదల కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షిస్తున్న కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు,అధికారులు,రైతులు. ఇట్టి కార్యక్రమంలో తొలి విడతలో రైతులకు రూ.లక్ష వరకు రుణమాఫీ.తొలి విడతలో 11 లక్షల 50 వేల మంది రైతుల ఖాతాల్లోకి నిధులు.రైతుల ఖాతాల్లోకి రూ. 7 వేల కోట్లు.రెండో విడతలో ఈ నెలాఖరు లోపే రూ.లక్షన్నర రుణమాఫీ.ఆగస్టు దాటక ముందే రూ. 2 లక్షల రుణమాఫీని పూర్తి చేస్తామంటున్న ప్రభుత్వం.రైతు రుణమాఫీకి రూ. 31 వేల కోట్లు ఖర్చు చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.రుణమాఫీ నిధులను వేరే అప్పులకు జమ చేయవద్దని ఇప్పటికే బ్యాంకర్లకు ప్రభుత్వం ఆదేశం ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు ఎంఏఓఎస్.శ్రీనివాసులు,ఏఈఓఉదయ్,ఉమామహేశ్వరి, సునీత, మెహర్ ఉనిసా బేగం,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,చెరుకు అచ్చయ్య గౌడ్,గూడూరు నిఖిల్ రెడ్డి,కాసుల ఆంజనేయులు గౌడ్,బీబీనగర్ పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ గడ్డం బాలకృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తిరెడ్డి,మాజీ జెడ్పిటిసి సంధిగారి బసవయ్య,తాజా మాజీ ఎంపీటీసీలు గోలి నరేందర్ రెడ్డి,టంటం భార్గవ్,సీనియర్ నాయకులు గడ్డం బాల్ రెడ్డి, పంజాల పెంటయ్య గౌడ్,చింతల శ్రీనివాస్ రెడ్డి, కొమ్మిడి సుభాష్ రెడ్డి,కాటేపల్లి గోపాల్ రెడ్డి,సంకూరి కృష్ణ,బొర్రగండయ్య,మన్నెబాలరాజు,మన్నె రాజేశ్వర్, ఆలేటి నర్సింగ్ రావు,కొరిమిల్ల చిన్న గోపాల్ రెడ్డి,కొరిమిల్ల కృష్ణారెడ్డి,వరిగంటి శ్యామ్ గౌడ్,బద్దం వాసుదేవ రెడ్డి,రాజేందర్ నాయక్,సతీష్ నాయక్, రాములునాయక్,కలకొండజయప్రకాష్,ఉడత నవీన్,రంగోల్లవంశీ,సతీష్,అఫ్రోజ్,రంగోల్లసత్యనారాయణ,బొర్ర వెంకటేష్, కొరిమిల్ల శ్రీకాంత్ రెడ్డి.రైతులు గంగదారి శంకరయ్య,బొర్ర బాలయ్య, ఆముదాల చంద్రయ్య గౌడ్,బీబీనగర్ మండలంలోని వివిధ గ్రామాల రైతులు,ప్రజలు పాల్గొన్నారు.

## రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత సిఎం రేవంత్ రెడ్డి కే ఎల్ ఆర్




జనసముద్రం న్యూస్, మహేశ్వరం ప్రతినిధి: ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని మాట ప్రకారం రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి దక్కుతుందని మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం మహేశ్వరం మండలం దుబ్బచర్ల రైతు వేదికలో సిఎం కు మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి,మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి ,దేపా భాస్కర్ రెడ్డి తో పాటు పలువురు నేతలు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో కే ఎల్ ఆర్ మాట్లాడుతు ప్రజా సంక్షేమ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకలు ప్రవేశ పెట్టిందన్నారు.రైతులను రాజును చేయాలంటే లక్ష్యంతో రెండు లక్షల రుణమాఫీ,200 యూనిట్ల ఉచిత విద్యుత్500 ల కే వంట గ్యాస్,మహిలాలకు ఉచిత ప్రయాణం తో ప్రజాపాలన అందిస్తున్న సిఎం పల్లెల్లో ప్రజల బ్రహ్మరథం పడుతున్నారని గుర్తు చేశారు ప్రజలకు పథకలు చేసె విధంగా గల్లీ గల్లీ సంబరాలు నిర్వాహించాలనినాయకులకు,కార్యకర్తలకుసూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు,ఏనుగు జంగా రెడ్డి, ఇజ్రాయిల్,వత్తుల రఘుపతి,కాకి ఈశ్వర్ ,అవుల యాదయ్య, రాఘవేందర్ రెడ్డి, బి లాజర్,నందిగామ నర్సింహతోపాటువివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## రైతులకు మొదటి విడతలో లక్ష రుణమాఫీ చేసిన సీఎంకు పాలాభిషేకం పాల్గొన్న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.

జనసముద్రం యాదాద్రి భువనగిరి ప్రతినిధి:- గురువారం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా లక్ష వరకు ఉన్న రైతు పంట రుణాలను మాఫీ చేసిన సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం అనాజిపురం రైతు వేదిక వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేసి బానసంచ పేల్చి సంబరాలు చేసుకోవడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భువనగిరి మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం , భువనగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణారెడ్డి , వర్కింగ్




ప్రెసిడెంట్ పాశం శివానంద్ , మాజీ మండల పార్టీ అధ్యక్షులు కోట స్వామి , ఎడ్ల శ్రీనివాస్ , తోటకూర వెంకటేష్ యాదవ్ , నరాల వెంకట స్వామి , ఎల్లంల



జంగయ్య , విట్టల వెంకటేష్ , బాబురావు , పిట్టల రజిత,సుక్క స్వామి , మైలారం వెంకటేశం , గొల్లపల్లి అశోక్,సతీష్,పవన్,పాండు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్థిక సంక్షోభంలోనూ సీఎం రేవంత్ రెడ్డి సాహసోపేత నిర్ణయం

జనసముద్రం న్యూస్ జులై 19.

వీపనగండ్ల మండలం పుల్గర్ చర్ల గ్రామంలో నాగర్ల రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులు మరియు కాంగ్రెస్ పార్టీనాయకులు,రుణమాఫీ సంబరాలు జరుపుకున్నారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అలకుంట రాజు మాట్లాడుతూ

దేశానికి రైతు వెన్నుముక లాంటి వాడు అని ఆ రైతుకు వెన్నుదన్నుగా నిలిచేందుకు దృఢ సంకల్పంతో అన్నదాతలకు ఆర్థిక సహకారం అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ప్రభుత్వంరైతులకురుణవిముక్తినికలుగజేయడానికి రైతు రుణమాఫీ చేపట్టడం చారిత్రాత్మక నిర్ణయం అని దీంతో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వంగా రైతుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటుంది చెప్పారు.

గత ప్రభుత్వం నిర్వాకం వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయినా రాష్ట్ర రైతాంగానికి ఇచ్చిన మాటకు కట్టుబడి అసాధ్యాన్ని సుసాధ్యం చేస్తూ తన నిబద్ధతను చాటుకున్న మా సీఎం రేవంత్ రెడ్డి




సాహసోపేత నిర్ణయం అభినందనీయనియం అన్ని బార్కలి వెంకటేష్ అన్నారు.

వ్యవసాయ విధానంలో తెలంగాణ మోడల్ ను దేశం అనుసరించేలా ఉండాలనే సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన విధానం గొప్ప నిర్ణయం బత్తుల గోపాల్ చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో శివనందం, గుర్క కురుమయ్య మోగులాలి, శ్రీను, మద్దిలేటి, తిరుమలయ్య, మహేష్, రాజు. తదితరులు పాల్గోన్నారు.

## ఓడీ (ఆన్ డ్యూటీ) ల పేరు తో డీఈవో కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు. ఆ పంచ పాండవులే డీఈఓ కు పంచప్రాణాలు.



జనసముద్రం జమ్మికుంట

టౌన్ న్యూస్ ప్రతినిధి: 18 జూలై

తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ డీఈవో కార్యాలయం రోజురోజుకు హీన,దీనస్థితికి దిగజారి పోతుందని ఉపాధ్యాయ సబ్బంద వర్గాలలో చర్చనీయాంశంగా మారింది. కరీంనగర్ డీఈవో కార్యాలయానికి ప్రతిరోజు కొన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు (చిరుమామిడి, తిమ్మాపూర్, హుజురాబాద్ మానకొండూర్) తదితర మండలాల నుండి కొన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఓడి (ఆన్ డ్యూటీ) ల పేరుతో విధులకు దుమ్మాలు కొడుతూ..ఏదో ఒక పని పేరుతో డీఈవో కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ఉండడం గమనార్హం.

ఆయామండలాలలోనిపాఠశాలలప్రధానోపాధ్యాయులను మచ్చిక చేసుకొని డీఈవో మాకు చాలా దగ్గర వెంటనే రమ్మన్నాడు..అంటూ ఉపాధ్యాయ హాజరు రిజిస్టర్ లో సంతకాలు పెట్టి డీఈవో కార్యాలయానికి వెళ్లడం మరో విశేషంగా మారింది.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన ఆ పంచ పాండవులు (ఉపాధ్యాయ సంఘాల నాయకులు) కరీంనగర్ జిల్లా విద్యాశాఖ అధికారి సి. హెచ్. వి.ఎస్.జనార్ధన్ రావు సంకలో జేరి డీఈవో జనార్ధన్ రావు కు పంచప్రాణాలుగా తయారు కావడంతో ఊపిరి పీల్చుకుంటున్నారు.

విధులకు దుమ్మాలు కొడుతూ డీఈవో జనార్దన్ రావు మాకు చాలా దగ్గర అంటూ.. బోధనకు స్వస్తి పలికి డీఈవో కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ సొంత పనులకు, సొంత కార్యకలాపాలకు పరిమితం అవుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

ఇన్ చార్జీ మండల విద్యాశాఖ అధికారులు, ఆయా స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.

దీనిపై రాష్ట్రస్థాయి విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి ఆ పంచ పాండవులను బోధనకు పరిమితం చేసే విధంగా ఆదేశాలు జారీ చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. ఇటీవలనే డీఈవో కార్యాలయం సిబ్బంది లో కొందరు సమయపాలన పాటించకపోవడంతోకరీంనగర్డిఈఓకార్యాలయంలోని తొమ్మిది మంది సిబ్బందికి మెమోలు జారీ చేసిన విషయం తెలిసిందే.

సిబ్బందివివరణతీసుకోవడంలో నిర్లక్ష్యం కనబరచడం పలుఅనుమానాలకుదారితీస్తుంది. డీఈవోకార్యాలయంలో సీసీ కెమెరాలను, ఎఫ్.ఆర్.ఎస్.(ఫేస్ రీడింగ్ సిస్టం) హాజరు విధానాన్ని ప్రవేశపెడితేనే అటు డీఈవో కార్యాలయం, ఇటు ప్రభుత్వ పాఠశాలలు మెరుగున పడే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

నోటీసులు జారీ చేశారు కానీ డీఈఓ కార్యాలయ సిబ్బందిపైఇంతవరకుఎలాంటిచర్యలుగైకొనకపోవడం పలు అనర్థాలకు దారితీస్తుంది.

సిబ్బంది నోటీసుల విషయంలో పెద్ద ఎత్తున చేతులు మారినట్లు, కరీంనగర్ జిల్లా కేంద్రం లో గల ఓ తాజా హోటల్ లో విలాసాలు జరుపుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఆ పంచ పాండవులు (ఉపాధ్యాయ సంఘాల నాయకులు) డీఈవో జనార్ధన్ రావు తో కుమ్మక్కై పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు మరియు ఉపాధ్యాయ సమస్యలు డీఈవో జనార్దన్ రావు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేస్తామని ఉపాధ్యాయులను మభ్యపెట్టి వారి వద్ద పెద్ద ఎత్తున వసూళ్లకు పాల్పడుతూ పబ్బం గడుపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

డీఈవో కారు వెనకాల ఆ పంచ పాండవులు (ఉపాధ్యాయ సంఘాల నాయకులు) పరిగెడుతూ.. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పలు ప్రైవేటు పాఠశాలలకు కూడా డీఈవో వెంట తనిఖీలు-పర్యవేక్షణలో భాగంగా వెళ్లినట్లు సమాచారం.

ప్రైవేటు పాఠశాలల్లోని సీసీ కెమెరా ఫుటేజీలను పరిశీలిస్తేవాస్తవ విషయాలు బహిర్గతం కానున్నాయి. ఓడి (ఆన్ డ్యూట) ల పేరుతో విధులకు దుమ్మా కొట్టే ఆ పంచ పాండవులు (ఉపాధ్యాయ సంఘాల నాయకులు) ను పాఠశాలలకు భోధనకు పరిమితం చేసి గాడి తప్పుతున్న పాఠశాల విద్యా వ్యవస్థను పటిష్టం చేయాలని ఉపాధ్యాయ సబ్బండవర్గాలు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఉన్నత స్థాయి విద్యాశాఖ అధికారులను వేడుకుంటున్నారు.

## రుణమాఫీ కార్యక్రమానికి భారీగా తరలివచ్చిన అన్నదాతలు




జులై 18 (జనసముద్రం న్యూస్ చింతపల్లి): చింతపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద మండల వ్యవసాయ అధికారిని శ్రావణ కుమారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన లక్ష రుణమాఫీ కార్యక్రమానికి రైతులు బారీఎత్తున తరలి వచ్చి బాణ సంచా కాలుస్తూ బారీగా ర్యాలీ నిర్వహించారు

గత భారాస ప్రభుత్వం 10 ఏళ్ల పరిపాలనలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని పలువురు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి.. మొదటి విడతగా రూ. లక్షలోపు రుణమాఫీకి శ్రీకారం చుట్టారని హర్షం వ్యక్తం చేశారు... ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య,ఎరుకల వెంకటయ్య గౌడ్, సంజీవరెడ్డి, రవీంద్ర గౌడ్, నర్సిరెడ్డి, ఊజ్జిని నరేందర్ రావు, గోవింద రవి, నేరటి వెంకటయ్య, దాసరి రాజు, కృష్ణారెడ్డి, గుండె బోయిన శ్రీశైలం, వారాల రామచంద్రం, పూల్ సింగ్, మధు, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు, పిఎసిఎస్ సిబ్బంది, రైతులు, వివిధ పార్టీల నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## రైతు రుణమాఫీ సంబరాల్లో డాన్స్ చేసిన ఎమ్మెల్యే కుంభం

యాదాద్రి భువనగిరి జిల్లా

జూలై. 18,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ వలిగొండ మండలంలోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన సంబరాల్లో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని డాన్స్ చేశారు.రైతుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

దామరచర్ల మండలం.

జులై 18.(జనసముద్రం న్యూస్): దామరచర్ల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు రుణమాఫీ కార్యక్రమం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు,ఇట్టి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ రాహుల్ గాంధీ వరంగల్ బహిరంగ సభలో డిక్లరేషన్ ప్రకటించినట్టుగా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం సుమారు 6,200 కోట్ల



రూపాయలు రైతులకు లబ్ధి చేకూర్చే విధంగా రుణమాఫీ చేయడమైనది అని అన్నారు, మునుముందు కాంగ్రెస్ పార్టీ మరిన్ని సంక్షేమ పథకాలనురైతులకునిరుపేదలకు ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు,రైతన్నకు అండగా కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ఉంటుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో స్కైలాబ్ నాయక్,బెజ్జం సాయి,బంటు కిరణ్,కుర్ర నాగు నాయక్,మాలోతూజనార్ధన్,రవితేజ,సిద్దునాయక్,అల్లం నాగరాజు,సిద్దయ్య,గుంజ రామయ్య,కందుల నరసింహారెడ్డి,గాలం వెంకన్న యాదవ్,సయ్యద్ ఖాదర్,సద్దాం,బత్తులశ్రీనివాస్,లింగ నాయక్,నెహ్రూ నాయక్,దాసు,వసంత్,విజయ్,భిక్షం చారి,శివ చరణ్ మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామికి సహస్ర దీపాలంకరణ మహోత్సవం

- స్వర్ణగిరి వెంకటేశ్వరునికి తిరుప్పావడ ఆర్జిత సేవ
- శ్రీనివాసుని కుటుంబ సమేతంగా దర్శించుకున్న ప్రముఖ సినీ నటులు,దర్శక నిర్మాత తనికెళ్ల భరణి

యాదాద్రి భువనగిరి జిల్లా జూలై / 18 / జనసముద్రం

యాదాద్రితిరుమలస్వర్ణగిరిక్షేత్రంలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి గురువారం రోజు తెల్లవారుజామున 5 గంటలకు ఆలయ వేద పండితులు మూల విరాట్టుకు ధోతి మరియు ఉత్తరీయంలో బంగారు వాకిలి ముందు తిరుప్పావడ ఆర్జిత సేవ సుప్రభాత సేవ అనంతరం భక్తులకు గోపుష్ట దర్శనం కల్పించారు. స్వామివారి నిత్య కైంకర్యములలో భాగంగా గురువారం రోజు స్వర్ణగిరి శ్రీనివాసుడి నిజరూప దర్శన భాగ్యంతో భక్తులు స్వామి వారి హృదయ స్థానంలో ఉండే లక్ష్మీ స్థానం గోపుష్ట దర్శనం ద్వారా సాక్షాత్తుగా అమ్మవారిని చూసిన ప్రీతి కలుగుతుందని భక్తులు భావిస్తారన్నారు. స్వర్ణగిరి క్షేత్రంలో శ్రీ వెంకటేశ్వరునికి నిత్య కళ్యాణం పచ్చ తోరణం కార్యక్రమంలో భాగంగా



నేటి ఉదయం 10 గంటల 30 నిమిషాల నుండి 12 గంటల 30 నిమిషాల వరకు శ్రీ వెంకటేశ్వర స్వామి పద్మావతి అలివేలు మంగమ్మల కళ్యాణ మహోత్సవం ప్రముఖ నటులు , సినీ సంగీత దర్శకులు తనికెళ్ల భరణి కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం వేలాది మంది భక్తులతో కలసి స్వామి వారి కళ్యాణాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యుల మంత్రోత్సవాల నడుమ స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది.

ఈ కళ్యాణ మహోత్సవంలో 26 మంది దంపతులు పాల్గొని స్వామివారి కల్యాన్యాన్ని వీక్షించి స్వామివారి తీర్థప్రసాదాలు పొంది స్వామి అమ్మవార్ల అనుగ్రహాన్ని పొందారు. నిత్యాన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా ఈరోజు సుమారు 2 వేల మందికి పైగా భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. నేటి సాయంత్రం 6 గంటల నుండి 6:30 నిమిషాల వరకు శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి సహస్ర దీపాలంకరణ మహోత్సవం నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్త మానేపల్లి రామారావు , చైర్మన్లు మానేపల్లి గోపికృష్ణ , మురళీకృష్ణలు తెలియజేశారు.

# బదిలీపై వెళ్లిన ప్రిన్సిపాల్ ను శాలువాతో ఘనంగా సన్మానించిన టిజిపిఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు దార మధు

జనసముద్రం : జూలై 18 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ ) పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ సత్యప్రసాద్ రాజ్ బదిలి పై ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల కళాశాల కు వెళ్ళినారు. ఈ సందర్భంగా బొకే ఇస్తు శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో టిజిపిఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్ దార మదు,టిజిపి ఏ తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సిలుముల సంజీవ్ లు పాల్గొన్నారు.




# మంత్రి కోమటిరెడ్డి ని కలిసిన భువనగిరి ఎంపీ చామల



యాదాద్రి భువనగిరి జిల్లా

జూలై. 18,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గురువారం రోజున మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో కలిశారు. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు,రైతు రుణమాఫీ పథకాలపై చర్చించారు.

# ఫ్యాషన్ డిజైనింగ్ టైలరింగ్ శిక్షణతో ఆర్థిక అభివృద్ధి సాధించాలి

## శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన డైరెక్టర్ పి రామారావు

చిగురుమామిడి(జన సముద్రం)స్వశక్తి మహిళలు కుట్లు అల్లికలు మగ్గం వర్క్ టైలరింగ్ ఫ్యాషన్ డిజైనింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకోని ఆర్థిక అభివృద్ధి సాధించాలని బైరెడ్డి డైరెక్టర్ రామారావు పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లాలోని హుస్నాబాద్ పట్టణంలోని నాగారం రోడ్ లో గల జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ క్షేత్ర కార్యాలయంలో బైరెడ్ వారి సహకారంతో టైలరింగ్, ఫ్యాషన్ డిజైనింగ్ మైదా 45రోజుల శిక్షణ కార్యక్రమాన్ని బైరెడ్డి డైరెక్టర్ పి రామారావు గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రామారావు మాట్లాడుతూ స్వశక్తి మహిళలు కుట్లు,అల్లికలు,మగ్గం వర్క్,టైలరింగ్ ఫ్యాషన్ డిజైనింగ్ మొదలైన శిక్షణ కార్యక్రమాల ద్వారా అధిక అభివృద్ధి చెందాలని కోరారు. అలాగే ఈ 45రోజుల ఉచిత శిక్షణ తోపాటు వారికి మధ్యాహ్న భోజనము,సర్టిఫికెట్స్ టైలరింగ్,ఫ్యాషన్ డిజైనింగ్ కావాల్సిన శిక్షణ కార్యక్రమంరామెటీరియల్ఉచితంగాఅందజేయబడు




తుందని తెలిపారు. ఉదయము 9:30నుండి సాయంత్రం నాలుగున్నర గంటల వరకు శిక్షణ కార్యక్రమమునిర్వహించడంజరుగుతుందన్నారు. కావున బైరాడు,జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఇప్పటివరకు 50మంది శివశక్తి మహిళల



అప్లికేషన్స్ ను తీసుకోవడం జరిగిందని,వారికి శిక్షణను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జనవికాస ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెసరి రాజు,ట్రైనింగ్ కోఆర్డినేటర్ గందే మనిషా, ఫిషరీ సెక్యూర్ సీఈవో సంతోష్ రెడ్డి,సుంకరి,లోకల్ న్యాయవాది రాజమౌళి,శిక్షణ ఇవ్వడానికి వచ్చిన ట్రైనర్ విమల,స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

# దేవరకొండ విశ్రాంత ఉద్యోగుల దానగుణం

జనసముద్రం దేవరకొండప్రతినిధి జులై :18

. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం దేవరకొండ సభ్యులు స్థానిక బీద కుటుంబాలవారికి పుట్టినరోజు, పెళ్లిరోజుల సందర్భంగా సహాయం చేయడం సంతోషకరం అని అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి తాడిశెట్టి నరసింహ, అంకం చంద్రమౌళి, పంగునూరు లింగయ్య అన్నారు.

ఈ రోజు జూలూరు ఈశ్వరయ్య రిటైర్డ్ మండల అభివృద్ధి అధికారి పుట్టినరోజు సందర్భంగా హరిజనవాడ బీద కుటుంబంనకు 25 కిలోల బియ్యం, నిత్యఅవసరం సరుకులు అందజేసినారు. ఈశ్వరయ్య మాట్లాడుతూ మా పెన్షనర్స్ సంఘం పెద్దలు మంచి, మంచి కార్యక్రమాలు చేపట్టి మాకు ఆనందాన్ని కలిగిస్తున్నారు. సహాయం పొందిన వారు దాతకు కృతజ్ఞతలు తెలిపినారు.




ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కంచర్ల నారాయణ రెడ్డి, సహా అధ్యక్షులు గంగిడి దామోదర్ రెడ్డి, ఆడిటర్ వనం బుచ్చయ్య, కార్యవర్గం సభ్యులు ముసిని వీరయ్య, చారి, లక్ష్మనాచారి, మల్లయ్య, వనం నర్సింహా తదితరులు పాలుగోన్నారు

# బొడ్డు ప్రసాద్ గారి దశదినకర్మకు హాజరై నివాళులర్పించిన సొసైటీ చైర్మన్ కోటవెంకటకృష్ణ



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జులై 18, మధిర మండలం దెందుకూరు గ్రామంలో మాజీ వార్డ్ మెంబర్బొడ్డుప్రసాద్ఇటీవలకాలంలోదివంగతులయ్యారు .. బి వారి దశదినకర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ గారు ఈకార్యక్రమంలో గ్రామశాఖవూట్ల రాంబాబు యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ పగిడిపల్లి మాధవరావు పగిడిపల్లి కిషోర్ మేకల కరుణాకర్ దోర్నాల కృష్ణ పగిడిపల్లి శ్రీనివాసరావు బొడ్డు నాగరాజు బొడ్డు వెంకయ్య బాబు పగిడిపల్లి రవీంద్రబాబుపగిడిపల్లికృష్ణారావుమొదలగువారు పాల్గొని నివాళులర్పించినారు

# రైతే రాజు " అనే నానుడి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం : ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.



జనసముద్రం న్యూస్ ,పినపాక, జూలై 18.

తెలంగాణ ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటాడని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం పినపాక రైతు వేదిక నందు రైతు డిక్లరేషన్ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు



రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ సభలో మాటిచ్చారని, ఆ మాట ప్రకారమే నేడు 11.50 లక్షల కుటుంబాలకు మొదటి విడతగా లక్ష రూపాయల ఉన్న రుణమాఫీని 7 వేల కోట్ల రూపాయలకు పైగా తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిచే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి రైతుల ఖాతాలో నిధులు జమ చేస్తున్న సందర్భంగా రైతు సంబరాల్లో పాల్గొన్నామని తెలియజేశారు. ఇచ్చిన మాటకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు కట్టుబడి ఉంటుందని, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే వారికి ఇదొక చెంపదెబ్బని అన్నారు. రైతు వేదిక నందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వీక్షించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే పాయం ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా తరలివచ్చిన రైతన్నల ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తున్నందుకు ఆనందం వ్యక్తం చేశారు. కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారా మాత్రమే రైతును రాజును చేసే సత్తా గల నాయకుడిగా మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో దశలవారీగా త్వరలోనే రెండు లక్షల రూపాయల రుణమాఫీ కూడా చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూసి మిగతా పార్టీలు బుద్ధి తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకుఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం..... గ్రామ మాజీ సర్పంచ్ కోట విజయశాంతి సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ గార్ల లిదంపతులు , రైతు సంతోషమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జులై 18:

చెప్పిన సమయం కంటే ముందే రైతు రుణమాఫీ చేస్తున్నామని గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి గారు ఉప ముఖ్యమంత్రి గౌరవ శ్రీ మల్లు భట్టివిక్రమార్క గార్లు రైతులకుఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ కార్యక్రమం మొదలైందని



గ్రామ మాజీ సర్పంచ్ కోట విజయశాంతి.సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ గార్ల దంపతులు సంతోషం వ్యక్తం చేశారు ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వగా చెప్పిన దాని కంటే ముందే ఆగస్టు 2 నాటికి పూర్తి గా రుణ మాఫీ చేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. రుణమాఫీ చేస్తామని చెప్తే ఇది అసాధ్యం అని చాలా మంది అన్నారు కానీ మాట ఇస్తే తప్పని కాంగ్రెస్ పార్టీ దాన్ని చేసి చూపించింది. ఒక్క కాంగ్రెస్ మాత్రమే ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ ఏకకాలంలో చేసి తీరుతుందని రైతులకు అసలైన పండుగ వాతావరణం కల్పించిందని గ్రామ మాజీ మాజీ సర్పంచ్ కోట విజయశాంతి సొసైటీ చైర్మన్ కోట వెంకట కృష్ణ గార్లలిదంపతులు పేర్కొన్నారు

పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ 28 వేల కోట్లుకూడారైతురుణమాఫీచేయలేకపోయారు అని అన్నారు. రైతు రుణ మాఫీ పై కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంది కాబట్టే కష్టమైనా రుణమాఫీ చేస్తున్నట్లు రేవంత్ రెడ్డి గారు భట్టి విక్రమార్క గారు తెలిపారు అని అన్నారు. పీపుల్స్ మార్చ్ ప్రజా పాదయాత్రలో ప్రజల సమస్యలు విన్న తర్వాత ఆరు గ్యారెంటీలను రూపొందించినట్లు వాటిని కచ్చితంగా అమలు చేస్తుందని భట్టి విక్రమార్క గారు తెలపటం ఆ తర్వాత ప్రతి ఒక్క హామీ నెరవేర్చుతూ రావడం వల్ల తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నారు అని అలాగే రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది అని భరోసా ఇచ్చి రుణ మాఫీ చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి మరియు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఎమ్మెల్యే కు వినతి పత్రం అందజేసిన ఆశ వర్కర్లు

- ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి.
- ఆశాలకు పెట్టె పరీక్షను రద్దు చేయాలి.
- ఫిక్స్ వేతనం రూ.,18,000 లు నిర్ణయించి చెల్లించాలి.

ఖానాపూర్ నియోజకవర్గం

(జనసముద్రం న్యూస్) జూలై 18

ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు)రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆశ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మంచిర్యాల, చెన్నూరు ఎమ్మెల్యేల ఇండ్ల ముందు ఆశా వర్కర్స్ ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్.శోభ ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ..ఆశా వర్కర్స్ గత 19 సంవత్సరాలుగా కనీస వేతనానికి నోచుకోకుండా అనేక పని భారంతో కాలమెల్లదిస్తున్నారు. గత శాసనసభ ఎన్నికలకు ముందు సమ్మె సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం కొన్ని హామీలు ఇవ్వడం జరిగింది. ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీలు నేటికి నెరవేర్చాలేదు. మాకు ఏ ప్రభుత్వం కూడా సరైన న్యాయం చేయడం లేదు. పద్మ, విజయలక్ష్మి,సరోజ ఆశా జిల్లా నాయకులు మాట్లాడుతూ.. రాబోయే అసెంబ్లీ



సమావేశాల సందర్భంగా ఆశా కార్యకర్తలకు ఇచ్చిన హామీలునెరవేర్చి ఫిక్స్ వేతనం 18,000 నిర్ణయించి, ఈఎస్ఐ, పీఎఫ్ మరియు ఉద్యోగ భద్రత సౌకర్యలు కల్పించాలని, ఇన్సూరెన్స్ 50 లక్షలు,పెన్షన్ రూ. 10వేలు, రిటైర్మెంట్ బెనిఫిట్ సౌకర్యం 5 లక్షలు, రిజిస్టర్ బుక్కులు , యూనిఫామ్స్,గతంలో పెరిగిన జీతాల ఏరియర్స్, లెప్రసీ ,పోలియో టీకా, ఎలక్షన్ డ్యూటీ బిల్లులు , ఎగ్జామ్స్ సందర్భంగా పని చేసిన బిల్లులు,తదితరసమస్యలనువెంటనే పరిష్కరించాలి.

ఈ సందర్భంగా దుంపల రంజిత్ కుమార్ CITU



జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ.. ఆశాల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని. ఆశలకు నష్టం కలిగించే పరీక్షను రద్దు చేయాలని, ఆశల సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆశాల సమస్యలు పరిష్కరించాలి. లేకుంటే రాబోయే రోజుల్లోఆందోళనపోరాటాలు చేస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్నాయకులు రాణి, హైమావతి మమతా, గురులక్ష్మి, కవిత,భారతి,ఉదయ, గీత, పద్మ, శారదా,లలిత,సుజాత,ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

# కుల మతాలకు అతీతమైన పండగ మొహరం

జన్నారం మండల విలేఖరి

జనసముద్రం న్యూస్ జులై 18

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కామన్ పెల్లి గ్రామంలో ఎమ్మెల్యే బొజ్జు పీర్ల పండుగలో ఆయన పాల్గొన్నారు .

ఈ సందర్భంగా ఆయన పీర్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అలాగే నిర్వాహకులు కూడా ఎమ్మెల్యేనుశాలువాతోకప్పిఘనంగా సన్మానించారు.

తధానంతరంఆయనమాట్లాడుతూకులమతాలకుఅతీతమైన పండగ మొహరం అని ఎమ్మెల్యే బొజ్జు అన్నారు .అన్ని మతాలను ప్రభుత్వం గౌరవిస్తుందన్నారు.



ఈకార్యక్రమంలోకాంగ్రెస్ కార్యకర్తలు కాంగ్రెస్ నాయకులు పీరీల వాగులు పాల్గొన్నారు నిర్వాహకులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram

# ప్రభుత్వ జూనియర్ కళాశాల

# మధిర లో యువత డ్రగ్స్ కు బానిస కావొద్దు

- మత్తుపదార్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన మధిర సి.ఐ మధు,టౌన్ ఎస్.ఐ సంధ్య..



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జులై 18, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం ఖమ్మం పోలీస్ కమీషనర్ ఆదేశానుసారం ఈరోజు డ్రగ్స్ పై అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిర విద్యార్థులతో మరియు మైనారిటీ కాలేజీ విద్యార్థులతో సర్కిల్ ఇన్స్పెక్టర్ మధు టౌన్ యస్ ఐ సంధ్య మరియు వారి సిబ్బందితో ప్రోగ్రాం ఏర్పాటు చేసి అవగాహన ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మధు టౌన్ ఎస్.ఐ సంధ్య మాట్లాడుతూ యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని డ్రగ్స్ కు అలవాటు పడి మీ జీవితాలను ఆగం చేసుకోవద్దని బంగారు భవిష్యత్తును పాడు చేసుకోకుండా ఉండాలని మంచిగా చదువుకొని మీ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని వారు విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్B.జై దాస్,అధ్యాపకులు,తదితరులు,పాల్గొన్నారు.

# ప్రత్యేక విధులు నిర్వర్తిస్తున్న దెందుకూరు డాక్టర్లు



జనసముద్రం న్యూస్ ప్రతినిధి మధిర జులై 18 మధిర ఎస్సీ కాలనీ నందు క్షయ వ్యాధి తో బాధపడుతున్న వ్యాధిగ్రస్తులను దెందుకూరు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పృథ్వి గారు మరియు టిబి వ్యాధిపై ప్రత్యేకంగా విధులు నిర్వహిస్తున్న సందీప్ మరియు శివ మధిర ఎస్సీ కాలనీ నందు పరిశీలించి వ్యాధిగ్రస్తులకు ప్రత్యేక సలహాలు సూచనలు చేశారు అలాగే వ్యాధిగ్రస్తులు వారి కుటుంబ సభ్యులకు మరియు పరిసర ప్రాంత ప్రజలకు వారానికి మించిన దగ్గు, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, సాయంత్రం జ్వరం రావడం, ఇలాంటి లక్షణాలతో ఉన్నవారు ప్రభుత్వ ఆస్పటల్ నందు సంప్రదించి పరీక్షలు చేయించవలసిందిగా సూచించారు జబ్బు నిర్ధారణ అయితే వారికి ఉచితంగా మందులు ఇస్తారని తెలియజేశారు. అదేవిధంగా మధిర మండల పరిధిలోగల నూతన ప్రైవేట్ హాస్పటల్ సందర్శించి, నేషనల్ టీబి ఎలిమినేషన్ ప్రోగ్రాం నందు అందిస్తున్న సేవలు గురించి డాక్టర్లకి అవగాహన కల్పించడంతోపాటు సిబినాట్ అనే పరీక్ష గురించి మధిర సివిల్ హాస్పిటల్ మరియు పరిసర ప్రభుత్వ హాస్పటల్ నందు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డాక్టర్ జాహ్నవి ఏఎన్ఎం విజయ కుమారి హెల్త్ అసిస్టెంట్ శ్రీను ఆశా కార్యకర్తలు సమీప, ప్రశాంతి, రజిని, తదితరులు పాల్గొన్నారు

# రుణమాఫీ రైతన్నకు వరం

- కోహెడలో రైతు రుణమాఫీ సంబరాలు
- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ధర్మయ్య



జనసముద్రం న్యూస్ కోహెడ జులై 18: దశాబ్ద కాల అనంతరం రైతు ముఖాల్లో సంబరాలు చూస్తున్నామని, కష్టాల్లో ఉన్న రైతును, రుణ విముక్తిని కలిగించడం గొప్ప విషయమని రుణమాఫీ రైతన్నకు వరం అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య అన్నారు.

గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతన్నలు పార్టీ నాయకులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశాన్ని విన్న అనంతరం స్వీట్లు పంపిణీ చేసి పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద రైతులు పార్టీ నాయకులు స్థానిక ఎమ్మెల్యే, రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ధర్మయ్య మాట్లాడుతూ, దశాబ్దాల కాల నిరీక్షణ అనంతరం రైతు రుణమాఫీ చేయడం, కాంగ్రెస్ పార్టీ సాహసోపేత నిర్ణయమని కాంగ్రెస్ పార్టీ పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు. త్వరలోనే రైతు భరోసా సైతం రైతుల ఖాతాలో జాబు చేయునట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ఖజానా ఖాళీగా ఉన్న, రైతన్న సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో, మంత్రివర్గం, రాష్ట్ర ప్రజల కోసం మంచి నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. త్వరలోనే మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేయనుందని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో పార్టీ కి చెందిన మాజీ సర్పంచులు బండిపల్లి నారాయణ గౌడ్, బస్వరాజు శంకర్, శెట్టి సుధాకర్, ప్రతాపరెడ్డి మాజీ ఎంపీటీసీ కొనె శేఖర్, పార్టీ నాయకుడు వెంకటస్వామి, శ్రీకాంత్, కార్యకర్తలు అభిమానులు, వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన రైతులు తదితరులు పాల్గొన్నారు.

# వనపర్తి బస్టాండ్ ను సందర్శించిన చిన్నారెడ్డి



జనసముద్రం వనపర్తి న్యూస్ 19. వనపర్తి బస్టాండ్ ను సందర్శించిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. జిల్లెల చిన్నారెడ్డి అక్కడ ఉన్న షాప్ నిర్వాహకులతో మాట్లాడుతూ వ్యాపారం ఎలా నడుస్తుంది అద్దె ఎంత మొత్తంలో చెల్లిస్తున్నారు అని అడిగి తెలుసుకోవడం జరిగింది.బస్టాండులో ఖాళీగా ఉన్న క్యాంటీన్ ను పరిశీలించి, క్యాంటీన్ ను మహిళా సంఘాలకు అప్పజెప్పాలని తెలియడం జరిగింది. టాయిలెట్స్, డ్రింకింగ్ వాటర్ ను పరిశీలించి వాటిని శుభ్రంగా ఉంచాలని ఆర్టీసీ అధికారులకు తెలియజేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్ వేణుగోపాల్, అధికారులు, కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, ఆవుల చంద్రశేఖర్, దాసరాజుల భాస్కర్, రామేశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, గడ్డం వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన దరఖాస్తుల సవరణ

జూలై 18 (జన సముద్రం న్యూస్ చింతపల్లి)

గతంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీల పథకానికి ప్రజా పాలనలలో దరఖాస్తు చేసుకున్న వారికి గ్యాస్ మరియు కరెంట్ బిల్లు సబ్సిడీ వివరములు తప్పుగా నమోదు చేయబడినచో ప్రజాపాలన సహాయ కేంద్రం, ఎంపీడీవో కార్యాలయం చింతపల్లి నందు సరి చేసుకోగలరని చింతపల్లి మండలం ఎంపీడీవో సుజాత గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చింతపల్లి మండల ప్రజలు గతంలో నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమం యందు గృహజ్యోతి పథకము ఉచిత విద్యుత్తు 200 యూనిట్ల కొరకు మరియు మహాలక్ష్మి పథకము గ్యాస్ సబ్సిడీ కొరకు దరఖాస్తు చేసుకున్న వారు అర్హత కలిగి ఉండి మంజూరి కాని వాళ్లు మండల ప్రజా పరిషత్తు కార్యాలయము యందు నిర్వహిస్తున్న ప్రజా పాలన సేవ కేంద్రము యందు సరిచేయించుకోవాలని కోరారు...

H.O. Mobile : 9494184136
JANASAMUDRAM NEWS
Telugu Daily
RNI APTEL : 16151
జనసముద్రం
Published by Rajeshwari Publications
www.janasamudram.com fb/janasamudram 9494184136

# రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం

- రైతులకు లక్ష లోపు రుణమాఫీ చేసిన కాంగ్రెస్.
- పండగ సంబరాలలో చింతకాని రైతు వేదిక నందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి పాలాభిషేకం.



బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, జులై 18: గురువారం ముష్టికుంట్ల రైతు వేదిక లో ఏర్పాటు చేసిన రుణమాఫీ పండగ సంబరాలలో గ్రామ నాయకులు షాహజన్ మాట్లాడుతూ, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట తూచా తప్పకుండా రెండు లక్షల రుణమాఫీకి కసరత్తులు చేసి లక్షలోపు రుణాలను ఒకే తప్పలి మాఫీ చేసేందుకు శ్రీకారం చుట్టిందన్నారు. గత ప్రభుత్వం లక్ష రూపాయల రుణం మాఫీ చేయడానికి అనేక షరతులను పెట్టి రైతులుకు ఆశ చూపిఇచ్చినహామీలనునెరవేర్చలేక పోయిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిధులు లేకుండా ఉన్నా సరే రైతులకు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాల ప్రకారం నిధులు సమకూర్చి రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం అంటే ఏదైనా ఉంటే అది మా కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆయన తెలిపారు. మొదటి విడతలు లక్ష లోపు ఉన్న రుణాలను మాఫీ చేసి, రెండో విడతలో లక్షన్నర రూపాయలు ఉన్న రైతాంగానికి మొత్తం ఒకే సారీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. లక్షన్నర పైబడి 2 లక్షల లోపు ఉన్న రైతంగానికి మొత్తం పూర్తిగా రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు. ఈ మాఫీ కూడా ఆగస్టునెల15 వరకు పూర్తి చేయనున్నట్లుప్రభుత్వం నిర్ణయం తీసుకుందన్నారు.

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 11.50 లక్షల మంది రైతులు లక్ష రూపాయల లోపు రైతులు లబ్ధి పొందినట్లు ఆయన తెలిపారు .రైతు రుణమాఫీ ప్రకటించడంతో రైతాంగం మొత్తం మిఠాయిలు తినిపించుకుంట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులుపిల్లలామర్రినాగేశ్వరావు,బంధంనాగేశ్వరావు, బంధం వెంకటేశ్వర్లు, బంధం వీరబాబు, బంధంహుస్సేన్మురళి,అమ్రేష్ప్రమీల, ఎంకన్న, జానీమియా, మౌలాలి, బాబు గ్రామ యువ నాయకులు హకీమ్, చాంద్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.

# గంజాయి సరఫరా, వినియోగాన్ని సమూలంగా నియంత్రించాలి


- విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీల ద్వారా అవగాహన కార్యక్రమాలు
- బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి




బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, జులై 18: పోలీస్ స్టేషన్ అకస్మీకంగా తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్, మాధకద్రవ్యాల సరఫరా, వినియోగాన్ని సమూలంగా నిర్మూలించడానికి క్షేత్రస్థాయిలో ప్రత్యేక దృష్టి సారించాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్పోలీస్ అధికారులకు ఆదేశించారు. గురువారం బోనకల్లు పోలీస్ స్టేషన్ ను అకస్మికంగా సందర్శించి పోలీస్ స్టేషన్ రికార్డులు తనిఖీ చేశారు. స్టేషన్నిర్వహణ,పోలీసులపనితీరును పరిశీలించారు సెక్టార్ పోలీస్ అధికారులతో మాట్లాడారు. నేరప్రవర్తన కలిగిన హిస్టరీ షీట్, రౌడీ షీట్లను తనిఖీ చేశారు. ఆనంతరం పోలీస్ స్టేషన్ కు వచ్చిన బాదిత ఫిర్యాదుదారులతో మాట్లాడారు. వారి సమస్యలను నేరుగా పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకొవాలని ఎస్సైను ఆదేశించారు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులపై తక్షణమే స్పందించి న్యాయం జరిగేలా కృషి చేయాలని అధికారులకు ఆదేశించారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఖమ్మం కమిషనరేట్ పరిధిలో మాదక ద్రవ్యాల సరఫరా, వినియోగం నియంత్రణ, చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై నిఘా పెంచాలని, సరిహద్దు రాష్ట్రాలనుండి అక్రమ రవాణా నియంత్రించేందుకు రాత్రిగస్తీ, పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని అదేచించారు. ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాల జోలికి వెళ్లకుండా విద్యాసంస్థల్లో యాంటీ డ్రగ్స్ కమిటీల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, గ్రామాలలో ర్యాలీలు, సదస్సులు నిర్వహించి మాదకద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై ప్రజల్లో అవగాహన కల్పించడమే కాకుండా కట్టుదిట్టమైన నిఘాతో అడ్డుకట్ట వేసేందుకు చర్యలు తీసుకొవాలని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఏ తరహా నేరాలు ఎక్కువ నమోదవుతున్నాయో వాటి నియంత్రణకై దృష్టి పెట్టాలన్నారు. కేసుల నమోదు విషయంలో తత్సారం చేయవద్దన్నారు. అదేవిధంగా ప్రతి కేసులోనాణ్యత ప్రమాణాలు పాటించాలని, తద్వారా బాధితులకు సరియైన న్యాయం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలద్వారాప్రజలను చైతన్య పరచాలన్నారు.

# షార్జా ప్రభుత్వ అధికారులను సత్కరించిన డాక్టర్ కాకాని తరుణ్





విజయవాడ ప్రతినిధి, ఎన్టీఆర్ జిల్లా,జనసముద్రం న్యూస్ జూలై 18: షార్జా ప్రభుత్వం ద్వారా షార్జా విమానాశ్రయ అంతర్జాతీయ ఫ్రీ జోన్ ( ఎస్ ఏ ఐ ఎఫ్ ) అథారిటీ ద్వారా విజయవాడలోని నోవాటెల్ హొటల్లో మూడు రోజుల బిజినెస్ నెట్వర్కింగ్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఎస్ ఏ ఐ ఎఫ్ జోన్ సేల్స్ డిప్యూటీ డైరెక్టర్ అలీ అల్ ముతావా మరియు ఎస్ ఏ ఐ ఎఫ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ షోయెబ్ ఇబ్రహీం ఖతీబ్ షార్జా ప్రభుత్వానికి ప్రాతినిధ్యం వహించారు. ఆంధ్రప్రదేశ్బిజినెస్ ఫోరమ్ యొక్క కార్యనిర్వాహక విభాగం, ఎస్ ఏ ఐ ఎఫ్ జోన్ బృందంతో సమావేశమై, షార్జాలోని ఆంధ్ర ప్రదేశ్ నుండి పారిశ్రామికవేత్తలకు అందుబాటులో ఉన్న వివిధ అవకాశాల గురించి చర్చించారు.

టూరిజం మరియు వాటర్ స్పోర్ట్స్ సెక్టార్లో అవకాశాలు పై ఏ బి సి -అమరావతి బోటింగ్ క్లబ్ ద్వారా దాని సీఈఓ డాక్టర్ కాకాని తరుణ్ ప్రాతినిధ్యం వహించారు. గ్రానైట్ మరియు పప్పుధాన్యాల ఎగుమతి వంటి ఇతర రంగాలపై ఎస్ ఎస్ గ్రూప్ సీఎండీ సాయి నవీన్ బోడపాటి చర్చించారు. ఆరోగ్య సంరక్షణ అవకాశాలపై పమిడి భాను చందర్ చర్చించారు. అనంతరం ఆంధ్రప్రదేశ్ బిజినెస్ ఫోరమ్ తరపున అధ్యక్షుడు డాక్టర్ కాకాని తరుణ్, ఉపాధ్యక్షుడు బోడపాటి సాయి నవీన్, సెక్రటరీ పమిడి భాను చందర్ ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికవేత్తలకు పెట్టుబడి అవకాశాలపై అవగాహన కల్పించినందుకు షార్జా ప్రభుత్వఅధికారులను సత్కరించారు.

ASSOCHAM మరియు ఎఫ్ ఏ పి సి సి ఐ నిర్వహించిన సమావేశాలకు 17 మరియు 18 నుండిఏపీబిజినెస్ ఫోరమ్ సభ్యులు హాజరయ్యారు. జులై 19 నాటికి సమావేశాలు ముగిసేలా ప్రణాళిక రూపొందించారు. షార్జా ప్రభుత్వ అధికారులు ఏపీ బి ఎఫ్ కార్యనిర్వాహక బృందానికి హామీ ఇచ్చారు, షార్జాలో పెట్టుబడులు పెట్టడానికి ఆసక్తి ఉన్న ఇతర పెట్టుబడిదారులకు మార్గనిర్దేశం చేయడానికి తాము సహకరిస్తామని అన్నారు. అపబీఫ్ ద్వారా పరిశ్రమ ప్రాతినిధ్యాన్ని వారు ప్రశంసించారు.


# మండల కేంద్రంలోని పలు పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారి జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో శిరీష





జనసముద్రం న్యూస్ ప్రతినిధి మునగాల, జనసముద్రం న్యూస్ జూలై 18 : మునగాలమండల కేంద్రములోని పలు పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారి జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో శిరీష మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాల హాస్టల్ విద్యార్థులతో, మోడల్ స్కూల్ హాస్టల్ విద్యార్థులతో, సాంఘిక సంక్షేమ శాఖ హాస్టల్ విద్యార్థులతో మాట్లాడి చక్కగా చదువుకుని వృద్ధిలోకి రావాలని మరియు హాస్టల్ లో ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రభుత్వ పథకాలు అయినా ఉచిత నోట్ పుస్తకాలు అందరికీ అందినాయ లేవా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. వ్యక్తిగత శుభ్రత మరియు పరిసరాలుశభ్రతపాటించవలసిందిగాతెలియజేశారు , జలుబు,దగ్గు, జ్వరం ఇతర లక్షణాలు ఉన్నప్పుడు వెంటనే సంబంధిత టీచర్లకు కానీ ప్రిన్సిపాల్ కానీ విద్యార్థులు తెలియజేయాలన్నారు. అదేవిధంగామంచిగాచదువుకొని మీ తల్లిదండ్రులకి మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులకు హాస్టల్లోనాణ్యమైనభోజనంఇవ్వాలనిఉపాధ్యాయుల కు సూచించారు. నాణ్యమైన భోజనం ఇవ్వని పక్షంలో విద్యార్థులు తెలియజేయాలని కోరారు. ఏ విధమైన సమస్యలు ఉన్న సంబంధిత అధికారులకు తెలియజేయాలని విద్యార్థులను కోరారు. విద్యార్థిని విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడి వారి వద్ద నుండి సమస్యలను తెలుసుకున్నారు. ఎమ్మార్వో, ఎంపీడీవో తో కలిసి మండల కేంద్రంలోని బీసీ హాస్టల్లోఆకస్మికతనిఖీచేసిఅనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ వెంట తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ పాల్గొన్నారు.

# మూడు రోజులుగా ఆకాశానికి చిల్లులు





**మరో వారం రోజులు ఇవే జోరు వానలు.**

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 18 జూలై

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆకాశానికి చిల్లులు పడేలా గత మూడు రోజుల నుండి విపరీతమైన వర్షాలు కురుస్తూనే ఉన్నాయి. ఈ భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జనాలు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.

ఈ వర్షాల నేపథ్యంలో జనాలు ఇంటికే పరిమితమయ్యారు. మరో వారం రోజులు తెలంగాణ రాష్ట్రంలో అతి భారంగా వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది. అత్యాసరమైతేనే తప్ప ప్రజలు బయటకు రావద్దని అధికారులు చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మరో లండన్ (కరీంనగర్) లో ఇటీవల విపరీతమైన వర్షాలు కురవడం మూలంగా కాలనీవాసులు బెంబేలెత్తుతున్నారు. అదేవిధంగాకరీంనగర్‌జిల్లాలోని హుజురాబాద్, జమ్మికుంట, ఇల్లందకుంట, వీణవంక తదితర మండలాలలో ఇదే పరిస్థితి నెలకొంది. ఎమర్జెన్సీ అత్యవసర పరిస్థితులలో మాత్రమే ప్రజలు ఇళ్లల్లో నుండి బయటకు రావాలని ఆయా మండలాల అధికారులు ప్రజలకు తగు సూచనలు చేస్తూ హితవు పలికారు.

కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీ సిబ్బందిస్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శులు మరియుగ్రామ పంచాయతీ సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా స్థాయి ఉన్నత అధికారులు ఒక ప్రకటన లో హెచ్చరించారు.

# సీపీ సుధీర్ బాబు, ఐపిఎస్ తో సమావేశమైన రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఆఫీస్ బేరర్స్



మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ జూలై 18: హైదరాబాద్ జూలై 18, 2024: కొత్తగా ఎన్నికైన రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ (ఆర్ కె ఎస్ సి ) ఆఫీస్ బేరర్లు రాచకొండ పోలీస్ కమిషనర్ జిసుధీర్ బాబు ఐపీఎస్, ని కలిసి రాబోయే సంవత్సరానికి వివిధ ఫోరమ్‌ల ప్రణాళికలపై చర్చించారు. ఈ సందర్భంగా చైర్మన్ ఆర్‌కెఎస్‌సి మాట్లాడుతూ, తమ అనుభవాల నుండి వారి అమూల్యమైన సేవలకు సంస్థ ప్రారంభమైనప్పటి నుండి భాగమైన వారిని సలహాదారులుగా తమ సేవలను కొనసాగించాలని మాజీ ఆఫీస్ బేరర్‌లకు సూచించారు. ఆర్.కే.ఎస్.సి చైర్మెన్ అయిన కమీషనర్ కొత్త బృందాన్ని ప్రశంసించారు మరియు సంఘటిత కృషితో సమాజానికి సేవ చేసే దిశగా వారిని ప్రోత్సహించారు. పాఠశాల పిల్లల నుండి భద్రత మరియు భద్రతపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా సోషల్ మీడియా దుర్వినియోగం మరియు సైబర్ మోసాలు మరియు మహిళలు మరియు రహదారి భద్రత యొక్క ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. అనేక కొత్త కార్యక్రమాలను ప్రారంభించేందుకు, సంబంధిత ఫోరమ్ కన్వీనర్లతో చర్చించి, ప్రతిపాదనలను ముందుకు తెచ్చేందుకు ఆర్.కే.ఎస్.సి సోషల్ అవుట్ రీచ్ కృషి చేయాలని సూచించారు. సమాజాభివృద్ధికి సమయాన్ని వెచ్చించగల యువతను ఆహ్వానించి శిక్షణ ఇవ్వాలని సూచించారు.

ఈ సమావేశంలో మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ సతీష్ వడ్లమాని, మరియు నూతనంగా ఎన్నికైన 2024-2026 ఆఫీస్ బేరర్లు రఘువీర్, ప్రధాన కార్యదర్శి, ఫోరం నాయకులు యల్లపు వాసుదేవ్ రావు, రాధికానాథ్, శివ ప్రసాద్ కరడి, కె శ్రీనివాస్, వంశీ ముత్యపు పాల్గొన్నారు. మరియు ఫోరమ్ కోఆర్డినేటర్లు రాజేష్, శ్రీమతి వసుధా రాణి, చంద్రశేఖర్, జగన్ యాదవ్, ఆర్ కె ఎస్ సి చీఫ్ కోఆర్డినేటర్ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

## ముష్టికుంట గ్రామంలో ఘనంగా పీర్ల పండుగ



బోనకల్, ఖమ్మం జిల్లా జనసముద్రం న్యూస్ జులై 18:

పలు గ్రామాల్లో పీర్ల పండుగ పది రోజులు కొనసాగింది. ముష్టికుంట్ల గ్రామంలో హిందూ, ముస్లిం తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా భక్తిశ్రద్ధలతో పీర్ల ఉత్సాహంగా పండుగను జరుపుకున్నారు. భక్తులు పీర్లకు దట్టీలు సమర్పించి, మటికలతో ఫాతెహాలు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు. ముష్టికుంట్ల గ్రామంలో పీర్లచావిడీ వద్ద పండుగ వాతావరణం నెలకొన్నది. పెద్దసంఖ్యలో భక్తులు ఉత్సాహంగా, మొహరం వేడుకల్లో భాగంగా పీర్ల తో గ్రామ వీధుల్లో తిరిగారు. భక్తులు నీరు పోసి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో జలీల్ బాబు, ముజావర్ బాబు, పెంట సా, నజీర్ , నాగుల్, సుబ్బారావు, ఏడుకొండలు హుస్సేన్, మహేష్, వినోద్, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ సంబరాల్లో సంబరాల్లో పాల్గొన్న ఖానాపూర్ ఎమ్మెల్యే ఎమ్మెల్యే బొజ్జు





జన్నారం విలేఖరి జనసముద్రం న్యూస్ జులై 18

జన్నారం మండల కేంద్రంలో నిర్వహించిన రైతు రుణమాఫీ సంబరాలలో ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పాల్గొన్నారు. గురువార మధ్యాహ్నం ఆయన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలతో కలిసి జన్నారం పట్టణంలో బైకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి ఫ్లెక్సీ కి పాలాభిషేకం చేశారు. అక్కడి నుండి రైతు వేదిక వరకు మళ్లీ భారీ ర్యాలీ నిర్వహించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు భారీ వర్షాలు పడి కడెం ప్రాజెక్టు నిండితే త్వరలోనే ఆయకట్టుకు సాగునీటిని అందిస్తామన్నారు అలాగే రైతులు పండించిన ప్రతి పంటకు 500 రూపాయలు బోనస్ కూడా చెల్లించడం జరుగుతుందని అన్నారు రైతుల మధ్య దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు

## రుణమాఫీని పకడ్బందీగా అమలు చేయాలి:కలెక్టర్ హనుమంతు



యాదాద్రి భువనగిరి జిల్లా జూలై. 18,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్లో వ్యవసాయ శాఖ అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు,కో-ఆపరేటివ్ రిజిస్ట్రార్లకు జరిగిన రుణమాఫీ అమలు అవగాహన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ హనుమంతు హాజరై మాట్లాడారు. వ్యవసాయ రంగం బలోపేతానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రుణమాఫీ కార్యక్రమాన్ని బ్యాంకర్లు పకడ్బందీగా అమలు చేసి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని బ్యాంకర్ల ప్రతినిధులకు సూచించారు.

## నేటి రైతు రుణమాఫి లో హుస్నాబాద్ నెంబర్ 2



జనసముద్రం న్యూస్ కోహెడ జూలై 18: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీలో హుస్నాబాద్ రైతులు అధికంగా లబ్ధి గురువారం విడుదల చేసిన మొదటి విడత రైతు రుణమాఫి జాబితా లో హుస్నాబాద్ రాష్ట్ర స్థాయి లో రెండవ స్థానం లో నిలిచింది. రూ. 106 కోట్ల 74 లక్షల రుణ మాఫి జరిగింది. ప్రత్యక్షంగా 18101 కుటుంబాలు లబ్ధి పొందారు. హుస్నాబాద్ పట్టణంలోని రైతులు ఇంతగా లబ్ధి పొందడం పట్ల స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ హర్షం కనబరిచారు. తమ ప్రభుత్వం ఆ రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు తమ రైతులు అత్యధికంగా లబ్ధి పొందడం పట్ల హర్షం కనబరుస్తూ , వారిని అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాల తబ ప్రాంతం వారికే అధికంగా ప్రయోజనం చేయ కోరడం తనకు ఆనందదాయకంగా ఉందని అన్నారు.

## చిల్లర మాటలు మానుకోవాలి. జెల్లల లక్ష్మయ్య యాదవ్ మహేశ్వరం



జనసముద్రంన్యూస్,(జూలై 18): మాజీ మంత్రి,ఎమ్మెల్యే నబితాఇంద్రారెడ్డిపై తుక్కుగూడ చైర్మన్ మధుమోహన్ చిల్లర మాటలు మానుకోవాలని బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షుడు జెల్లల లక్ష్మయ్యయాదవ్ అన్నారు. గురువారం తుక్కుగూడ మున్సిపాలిటీ ఇమాంగూడలో విలేకర్ల సమావేశంలో లక్ష్మయ్య యాదవ్ మాట్లాడుతూ... ఖిల్లా మైసమ్మ ఆలయ ప్రాంగణంలో మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డికి ప్రోటోకాల్ విషయంలో మహేశ్వరం నియోజకవర్గానికి జరిగిన అవమానాని తీవ్రంగా ఖండింస్తున్నామని అన్నారు. గతంలో రావిరాలలో కుల సంఘాల అత్మీయ సమ్మేళనంలో బిఆర్ఎస్ పార్టీ తరుపున చేపట్టిన కార్యక్రమంలో చైర్మన్ కావడం జరిగింది, బిఆర్ఎస్ నాయకులు ఇది బిఆర్ఎస్ పార్టీ మీటింగ్ అని చెప్పిన చైర్మన్ కావాలని గొడవ చేసి ముందుగా మా పార్టీ కర్యకర్తలపై కేసు నమోదు చేయించారని అది మరిచి పోయి ఇప్పుడు మా పార్టీ,నాయకులపై అసత్య ప్రచారం చేస్తున్నరని తెలిపారు. మున్సిపాలిటీ అభివవృద్ధి పై దృష్టి పెట్టాలని అన్నారు. నబితాఇంద్రారెడ్డి ఐదు సార్లు ఎమ్మెల్యేగా ,మూడు సార్లు మంత్రిగా పని చేశారని, ప్రోటోకాల్ గురించి మీరు మాట్లాడితే దయ్యాలు వేదలు చదివినట్లు ఉందని అన్నారు. మరో సారి నబితాఇంద్రారెడ్డి పై అనుచిత వ్యాఖ్యాలు చేస్తే నహించేదిలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎన్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు బూచ్చిరెడ్డి, పెంటామాల్ల నురేష్, యూత్ అధ్యక్షులు సామేల్ రాజ్, వెంకట్ రాజిరెడ్డి, రమేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# కోనోకార్పస్ జాతి మొక్కలను వెంటనే తొలగించాలి

//జనసముద్రం న్యూస్ ప్రతినిధి కరీంనగర్//

హుజూరాబాద్ లో చాలాచోట్ల డివైడర్ మధ్యలో సుందరీ కరణ కోసం పెట్టిన కోనోకార్పస్ జాతి మొక్కలను వెంటనే తొలగించాలని యూత్ కాంగ్రెస్ నాయకులు పంజాల సతీష్ కుమార్ మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్ పర్సన్ కి విన్నపించారు. కోనో కార్పస్ మొక్కలు వలన ప్రజల ఆరోగ్యానికి ప్రమాదకరమని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారు అక్కడి ప్రభుత్వాన్ని ఆదేశించారు అందుకని హుజూరాబాద్ ప్రజల ఆరోగ్యం దృష్ట్యా వెంటనే తొలగించాలని కోరుకుంటున్నని ఓ ప్రకటనలో తెలిపారు

## ఘనంగా దేవరంపల్లి మాజీ ఉపసర్పంచ్ జన్మదిన వేడుకలు.



సంగారెడ్డి జిల్లా ఝరసంగం మండలం

జనసముద్రం :- ప్రతినిధి కథనం:- 18 జులై.

ఝరసంగం:- మండలం పరిధిలో దేవరంపల్లి గ్రామ గ్రామ ఉపసర్పంచ్ శివశంకర్ యాదవ్ జన్మదిన సందర్భంగా అతిథి హోటల్ లో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశం, శ్రీ కేతకి సంగమేశ్వర్ దేవస్థానం మాజీ చెర్మన్ నరసింహ గౌడ్, శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షల తెలిపారు. ఇందులో భాగంగా ప్యాలవరం మాజీ సర్పంచ్ మాణిక్యం యాదవ్,మాణిక్ పాటిల్, విట్టల్ పటేల్, ప్రేమ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రైతు పక్షపాతి స్థానిక ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్



జనసముద్రం న్యూస్, జూలై 18, (పాపన్నపేట):

పాపన్నపేట గ్రామంలో స్థానిక ఎంపీటీసీ తన స్వగృహంలో మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తున్న ముఖ్యమంత్రి రైతు పక్షపాతి అని స్థానిక ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్ అన్నారు ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని దిమా వ్యక్తం చేశారు దానిలో భాగంగానే రైతులకు ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు

## రైతుల స్టాటర్లు మోటార్లకు. కనెక్షన్ ఇచ్చే కాపర్ వైర్లకు దొంగలు పడ్డారు.

♦ **లబోదిబోమంటున్న రైతులు... ఎన్ని సార్లు పోలీస్ స్టేషన్ కంప్లైంట్ ఇచ్చిన, పట్టి పట్టనిటు వ్యవహరిస్తున్నారు, అంటున్న రైతులు**


♦ **పాత సామాన్లు కాపర వైర్లు.. కొంటున్న షాపు వారికి, ఈ దొంగలకు లింకుందని... అంటున్న రైతులు..**



అన్నమయ్య జిల్లా ఇన్చార్జ్ న్యూస్ రిపోర్టర్ జూలై 18 జనసముద్రం న్యూస్

అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గంలోని అనంతరాజుపేట పంచాయితీలో నారాయణరాజపోడు గ్రామం నందు అద్దిపల్లి చిన్నపరాజు పొలం వద్ద రెండు రోజులు క్రితము పొలంలో ఉన్నటువంటి మోటర్ వైర్లు. స్టార్ట్, ఫీజు క్యారీలు ఆటోమేటిక్ స్టార్ట్, కాపర్ వైర్లు, దొంగలు స్టార్టర్ బాక్స్ పగలగొట్టి బీభత్సం చేసి తీసుకువెళ్లిపోయారు. అతనిదే కాకుండా చుట్టుప్రక్కల ఉన్న పొలాల్లో స్టార్టర్లు. మోటర్ వైర్లు. తీసుకెళ్లడం జరిగినది. మునుపు ఇదేవిధంగా కాపర్ వైర్లు తీసుకు వెళ్లే దొంగలను పట్టుకొని ఓబులవారిపల్లి పోలీస్ స్టేషన్లో ఒప్ప చెప్పడం జరిగినది. వారి మీద కేసు కట్టి కోర్టుకు పంపించడం జరిగినది ఇప్పుడు వరకు ఆ కేసు విషయం ఏమైంది తెలియలేదు. సంవత్సరం తరువాత ఇప్పుడు మల్ల కాపర్ వైర్ దొంగలు రైతులు పొలాల్లో మోటర్లు స్టార్టర్ల పై పడి రైతులకు కులుకు లేకుండా చేస్తున్నారు చేస్తున్నారు కాపర్ వైర్ దొంగలకు మరియు రాజంపేట. కోడూరు. తిరుపతి. పీలేరు. పాత సామాన్ల అంగన్వాలకు లింకులు ఉన్నాయని కొంతమంది వ్యక్తులు చెప్పకు వస్తున్నారు... దయచేసి ఇటువంటి వారి మీద పోలీస్ వారు నిగా పెట్టి వారిని పట్టుకుని రైతులకు న్యాయం చేయవలసిందిగా అన్నమయ్య జిల్లా ఎస్పీ ని మరియు కలెక్టర్ ని ప్రాధేయ పడుతున్నామని కొంతమంది రైతులు తెలియజేయడమైనది దయచేసి రైల్వే కోడూరులో ఉన్నటువంటి పాత సామాన్ల అంగనవాళ్లను పిలిపించి ఇంట్రాగేషన్ చేసి ఆ దొంగలు ఎవరో రప్పించి చేసిన వారిని. పట్టుకుని రైతులకు న్యాయం చేయవలసిందిగా రైతులు కోరుతున్నారు ఈ దొంగలపై రైల్వే కోడూరు పోలీస్ వారు ఎటువంటి నిర్ణయం తీసుకొని రైతులుకు న్యాయంచేస్తారో వేచి చూడాలని రైతులు చెప్పుకొస్తున్నారు

## అంగరంగ వైభోగంగా ముగిసిన మొహరం వేడుకలు



జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా,మాచర్ల, జూలై 18. మాచర్ల పట్టణంలో మోహరం వేడుకలు గురువారంతో ముగిశాయి. 10 రోజులుగా మాచర్ల పట్టణంలోని పీర్ల చావిడి వద్ద పీర్లను అందంగా ముస్తాబు చేశారు.

అనంతరం భక్తులు మొక్కులను చెల్లించుకున్నారు . పీర్ల చావిడివద్దఏర్పాటుచేసినగుండాలవద్ద పలు కార్యక్రమాలు, వేడుకలు చూసేందుకు చుట్టుపక్క ప్రజలు పెద్ద ఎత్తున ఆసక్తితోతిలకించారు.

సాయంత్రంఊరేగింపుతో మొహరం పండుగ వేడుకలు ముగిశాయి..

## న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో రోడ్ ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమం




జనసముద్రంన్యూస్,జులై18,పల్నాడు జిల్లా, మాచర్ల. రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు మాచర్ల మండలం న్యాయ సేవా కమిటీ వారి ఆధ్వర్యంలో 18.7.24 అనగా సోమవారం ఉదయం 9గం.లకు రోడ్ ప్రమాదాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ముఖ్యం గా హెల్మెట్ వాడకంపై ఆక్స్ఫర్డ్ స్కూల్ విద్యార్థులతో కలిసి మండల న్యాయ సేవా కమిటీ సభ్యులు,న్యాయవాదులుఅవగాహనర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల జూనియర్ సివిల్ జడ్జి హాజరై రోడ్ ప్రమాదాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అలాగే హెల్మెట్ వాడకం, దాని ప్రాముఖ్యత గురించి వివరించారు.

## అధికారుల అప్రమత్తంగా ఉంటూ తగు చర్యలు చేపట్టాలి:ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



ఏలూరు జిల్లా, పోలవరం

జనసముద్రంన్యూస్ జులై 18 (ప్రతినిధి)

ఎడ తెరువు లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు కొండ వాగులు , స్లూయిజ్ , కాలువలు పొంగిపొర్లుతున్నందున అవసరమైతేనే తప్ప ప్రయాణాలు చేయవద్దని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు విజ్ఞప్తి చేశారు. ఉధృతంగా ప్రవహించే కాలువలు,స్లూయిజ్ లు దాటే సమయంలో ప్రమాదాలుజరిగే అవకాశం ఉన్నాయని వాహనదారులు, ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. మూడు రోజులు రాష్ట్రంలో భారీగా వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించడంతో శ్రీ గుబ్బల మంగమ్మ ఆలయ కమిటీ దర్శనాలకు అనుమతించడం లేదనిశ్రీగుబ్బలమంగమ్మఅమ్మవారిని దర్శించుకునేందుకు వెళ్లే భక్తులు వాతావరణం అనుకూలించే వరకు ప్రయాణాన్ని మానుకోవాలని అన్నారు .అధికారులు అప్రమత్తంగా ఉంటూ కాలువలు,స్లూయిజ్ ల వద్ద తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram